విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

గురువారం 01 మే 2025 8 పేజీలు

చరిత్రలో నిలిచేలా ప్రధాని మోదీ పర్యటన

తాడేపల్లిలో కూటమి నేతల సమావేశం

విశాలాంధ్ర-తాడేపల్లి : అమరావతిలో మే 2న లక్ష కోట్ల రూపాయలతో చేపట్టిన పనుల ప్రారంభానికి విచ్చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ పర్యటనను చరిత్రలో నిలిచిపోయేలా మంగళగిరి నియోజకవర్గ ప్రజలు విజయవంతం చేయాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం తాడేపల్లి పట్టణంలోని గౌడ కళ్యాణ మండపంలో ప్రధాని మోదీ పర్యటన ఏర్పాట్లపై మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ అధ్యక్షతన సమీక్ష సమావేశం జరిగింది. పర్యటన విజయవంతంపై కూటమి నేతలతో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్ర పర్యటనను కూటమి నాయకులు విజయవంతం చేయాలన్నారు. తాడేపల్లి పట్టణం, తాడేపల్లి రూరల్ లోని అన్ని గ్రామాలు, వార్డులు నుంచి ప్రజలు అధిక సంఖ్యలో మోదీ సభకు హాజరవ్వాలన్నారు. కూటమి నాయకులు వార్డులు, గ్రామాలు వారీగా సమావేశాలు నిర్వహించి రాష్ట్రానికి ప్రధాని మోదీ ప్రకటించిన వివరాలను గురించి అందరికి తెలియజేయాలని మిగతా 2 లో ...

ధన్యజీవి కోనేరు నారాయణరావు

సంస్మరణ సభలో సీపీఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్

విశాలాంధ్ర-విజయవాడ: గ్రామ సర్పంచిగా, కార్పొరేటర్ గా గుణదల ప్రాంత సమగ్ర అభివృద్ధికి తోడ్పడి పరిపూర్ణ జీవితాన్ని అనుభవించి నేడు 90 ఏళ్ళ వయసులో మన నుండి దూరం అయిన కోనేరు నారాయణ రావు ధన్యజీవి అని సీపీఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ కొనియాడారు. ఇటీవల మరణించిన నారాయణరావు సంస్మరణ సభ బుధవారం స్థానిక ఎపి ఐఐసి కాలనిలో ఉన్న స్వర్ణ కళ్యాణ మండపం నందు జరిగింది. ఈ సభకు అధ్యక్షత వహించిన దోనెపూడి శంకర్ మాట్లాడుతూ విజయవాడ నగర సమగ్ర అభివృద్ధిలో కమ్యూనిస్టుల పాత్ర ఎంతో ఉందని గుణదల గ్రామానికి 12 ఏళ్ళ పాటు సర్పంచి గా తొలి మున్సిపల్ కార్పొరేషన్‌లో సిపిఐ నుండి కార్పొరేటర్ గా అనేక బాధ్యత లు నిర్వహించిన నారాయణ రావు మరణం తెరని లోటని అన్నారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, పూర్వ నగర మేయర్ కోనేరు శ్రీధర్ మాట్లాడుతూ కోనేరు చారిటబుల్ ట్రస్ట్ స్థాపించి గోసాల లో వృద్ధుల ఆశ్రమాన్ని స్థాపించి అనేక మందికి ఆశ్రయం కల్పిస్తున్న ఘనత ఆయనదే అని ట్రస్టు ద్వారా అనేక మంది పేద విద్యార్థుల చదువు కోసం ఆర్థిక సహాయం చేయడం నిరంతరం కొనసాగుతూ మిగతా 2 లో ...

'ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్' ఆవిర్భావం

- గ్రామీణ బ్యాంకింగ్ వ్యవస్థ బలోపేతం ముఖ్య ఉద్దేశం
- ఛైర్మన్ కె.ప్రమోద్ కుమార్‌రెడ్డి వెల్లడి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : భారత ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల ఏకీకరణ దిశగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న నాలుగు ప్రముఖ ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్, సప్తగిరి గ్రామీణ బ్యాంక్‌లు విలీనం చేసి 'ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్'ను ఏర్పాటు చేయడం జరిగిందని బ్యాంక్ ఛైర్మన్ కె.ప్రమోద్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ విలీన ప్రక్రియ 2025 మే 1వ తేది నుంచి అమలులోకి వస్తుందని వెల్లడించారు. గుంటూరులో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ బ్యాంకింగ్ వ్యవస్థను బలోపేతం చేయడం, సమర్థవంతమైన సేవలను ప్రజలకు అందించడం ఈ విలీన ప్రక్రియ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. కొత్తగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్‌కు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాయోజిత బ్యాంకుగా ఉంటుందన్నారు. ఈ బ్యాంక్ ప్రధాన కార్యాలయం అమరావతిలో ఏర్పాటు మిగతా 2 లో ...

పీఎం పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు

మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ఈనెల 2వ తేదీన అమరావతి రాజదాని పునప్రారంభ పనులు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనేందుకు వస్తున్న పీఎం పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నట్లు రాష్ట్ర మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు తెలిపారు. స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంత్రి అచ్చెన్నాయుడు, స్థానిక ఎంపీ కేశినేనిని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామమోహనరావు, కలెక్టర్ డా.లక్ష్మీశ బుధవారం ప్రత్యేక సమావేశం మిగతా 2 లో ...

15న చలో తిరుపతి

ఏఐవైఎఫ్ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి : లంకా గోవింద రాజులు

విశాలాంధ్ర-విజయవాడ: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల వాగ్దానాలు నిలబెట్టుకోవాలనీ, వలంటీర్లకు పదివేల గౌరవ వేతనంతో ఉద్యోగ భద్రత కల్పించాలని మే 15న తిరుపతి లో జరిగే యువజన ప్రదర్శనకు తరలివచ్చి అఖిల భారత యువజన సమాఖ్య 17వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ వలంటీర్స్ అసోషియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లంకా గోవింద రాజులు, గంట మమత అన్నారు. ఈ సందర్భంగా విజయవాడ హనుమాన్‌పేట దాసరిభవన్‌లో జాతీయ మహాసభలు కరపత్రాలు విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మే నెల 15 నుండి 18 వరకు తిరుపతి నగరంలో జాతీయ మహాసభలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. దేశంలో నిరుద్యోగ సమస్య పరిష్కరించడం కోసం అఖిలభారతి యువజన సమాఖ్య అలుపెరగని పోరాటం చేస్తుందని, భారతదేశంలో 18 సంవత్సరాల నిండిన యువతి యువకులకు ఓటు హక్కు కల్పించడంలో ఏఐవైఎఫ్ పోరాటం చేసిందని గుర్తు చేశారు. భగత్ సింగ్ నేషనల్ గ్యారెంటీ ఎంప్లాయ్మెంట్ యాక్ట్‌తో నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి నిరుద్యోగ యువతను ఆదుకోవాలని కోరారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి పది నెలలు కావస్తున్న నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి ఇంతవరకు ఇవ్వలేదని తక్షణమే నిరుద్యోగ భృతి మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

చరిత్రలో నిలిచేలా ప్రధాని మోదీ పర్యటన

అన్నారు. సభకు వచ్చే వారందరికీ వాహనాలు, భోజనాలు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం ఎన్నో కుట్రలు చేసిందని, కూటమి అధికారంలోకి వచ్చిన 10 నెలల కాలంలోనే అన్ని అడ్డంకులను అధిగమించి, ప్రజా రాజధాని నిర్మాణాన్ని ప్రారంభించినట్టు తెలిపారు. జగన్ ప్రతిపక్ష హోదాలో ఉన్నప్పుడు అమరావతిలో రాజధాని నిర్మించడానికి మద్దతు తెలిపి, అధికారంలోకి వచ్చాక 3 రాజధానుల పేరుతో కుల చిచ్చు, ప్రాంతీయ చిచ్చు పెట్టి తన కుంభకోణాల నుండి ప్రజల దృష్టి మళ్లించే కుట్ర చేశారని ఆరోపించారు. జగన్ ఐదేళ్ల పాలనలో ఏపీ రాజధాని అమరావతిని కుప్పకూల్చాడని, ఎక్కడి పనులు అక్కడ ఆపేశాడని, వీలైతే కూల్చేశాడని విమర్శించారు. రోడ్లను తవ్వేసి వైసీపీ నేతలు, కార్యకర్తలకు దోచిపెట్టాడని అన్నారు. రాజధాని నిర్మాణం కోసం కాంట్రాక్టర్లు తెచ్చిన మెటీరియల్ ను కూడా వైసీపీ ఎంపీ, ఎమ్మెల్యేలు తమ అనుచరులతో దోపిడీ చేయించారని అన్నారు. కాంట్రాక్టర్లను తన్ని తరిమేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు, పట్టణ ప్రధాన కార్యదర్శి దారాదాసు, మండల ప్రధాన కార్యదర్శి కొల్లి శేషు, మండల రైతు అధ్యక్షులు దాసరి కృష్ణ, శంకరశెట్టి పిచ్చయ్య, తాడేపల్లి పట్టణ జనసేన అధ్యక్షులు అంబటి తిరుపతిరావు, బీజేపీ పట్టణ ఆధ్యక్షులు ఈశ్వరనాయుడు, తాడేపల్లి జనసేన అధ్యక్షులు సామర్ల నాగేశ్వరరావు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, వార్డు, గ్రామ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ధన్యజీవి కోనేరు నారాయణరావు

ఉందని అన్నారు అన్ని రంగాల్లో నారాయణరావు వంటి అనుభవజ్ఞులు అయిన వారి సూచనలు సలహాలు మేరకే రాష్ట్ర అభివృద్ధిలో ముందుకు సాగుతూ ఉన్నామని అన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిగురుపాటి బాబురావు మాట్లాడుతూ గుణదల ప్రాంతంలో పై వంతెన శంకుస్థాపన వరకే పరిమితం అయిందని నేటి పాలకులు ప్రజా సంక్షేమం విస్మరించి అభివృద్ధిలో నిర్లక్ష్యం వహిస్తూ ఉన్నారని ప్రథమ మేయర్ టి వెంకటేశ్వరరావు గారి హయంలో రాజకీయాలకు అతీతంగా నగర అభివృద్ధిలో వామపక్ష పార్టీలు కృషి చేశాయని గుర్తు చేశారు.సభలో సీపీఐనగర కార్యదర్శి జి కోటేశ్వరరావు, కృష్ణాజిల్లా కార్యదర్శి నార్ల వెంకటేశ్వరరావు, చారిటబుల్ ట్రస్టు కార్యదర్శి కోనేరు భీమేశ్వరరావు, కోనేరు బడవేశ్వరరావు, ఎన్ జి వో నాయకులు గుళ్లపల్లి నారాయణరావు, వృద్ధుల సంఘం కార్యదర్శి మోతుకూరి వెంకటేశ్వరరావు, రైతు సంఘం నాయకులు వెలగపూడి ఆజాద్, కాలని అధ్యక్షులు పాతూరి సాంబశివరావు, కోనేరు రామచంద్రరావు, తెదేపా నాయకులు కాట్రగడ్డ శ్రీనివాస్ , సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు కొడాలి ఆనందరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

'ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్' ఆవిర్భావం

చేయనున్నట్లు తెలిపారు. ప్రధాన కార్యాలయం ఏర్పాటు అయ్యేవరకు బ్యాంక్ తాత్కాలికంగా గుంటూరులో కార్యకలాపాలు నిర్వహిస్తుందన్నారు. విలీనంతో ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ సుమారు రూ.1.25 లక్షల కోట్ల విలువ గల వార్షిక వ్యాపార సామర్థ్యం కలిగి ఉంటుందని, సుమారు 7 వేల మంది ఉద్యోగులతో 1351 బ్రాంచ్‌లు కలిగి రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో విస్తృతమైన సేవలు అందించనుందని చెప్పారు. నాలుగు బ్యాంకుల మునపటి ఖాతాదారులకు బ్యాంకింగ్ సేవలలో ఎటువంటి అంతరాయం లేకుండా సేవలు అందించబడతాయని, ఖాతానంబర్లు, ఐఎఫ్‌ఎస్‌సీ కోడ్‌లు, బ్రాంచ్ వివరాలలో ప్రస్తుతం ఎటువంటి మార్పులు లేవని, ప్రస్తుత సేవలు, ఉత్పత్తులు అలాగే కొనసాగుతాయని, మెరుగైన సాంకేతికత, విస్తృతమైన నెట్‌వర్క్, అభివృద్ధి చెందిన సేవల ద్వారా ప్రయోజనాలు లభించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఓఎస్‌డీలు డి.శంకరరావు, అరుణ్‌కుమార్, జనరల్ మేనేజర్-2 పర్ల శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

15న చలో తిరుపతి

ప్రకటించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల వాగ్దానాలు అమలు చేయాలని కోరారు. వలంటీర్లకు గౌరవ వేతనం 5 వెలు నుండీ 10 వెలకు పెంచి వలంటీర్లకు కొనసాగిస్తామని హామీ ఇచ్చారని నేడు అధికారం లోకి వచ్చి సంవత్సరం అవుతున్నా కూడా వలంటీర్లను పట్టించుకోలేదన్నారు. ఎన్నికల వాగ్దానాలు అమలు నిరుద్యోగ సమస్యపై తిరుపతి వేదికగా జరుగుతున్న జాతీయ మహాసభలలో అనేక సమస్యలపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణకు రూపొందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ వెంకటసుబ్బయ్య, శ్రీను, దస్తగిరి, రాష్ట్ర నాయకులు పుప్పాల నరేష్, నాగ పార్వతి, షైనీ, దమ్ము రమేష్, స్వప్న, కళ్యాణ్, తదితర వలంటీర్లు పాల్గొన్నారు.

పీఎం పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు

నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బహిరంగ సభ వేదిక వద్దకు చేరుకునేందుకు అందుబాటులో ఉన్న మార్గాలు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు చేస్తున్న ఏర్పాట్లు, అదిధులకు వసతి, ప్రయాణ ఏర్పాట్లుపై పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. సీఎం మార్గదర్శకాలకు అనుగుంగా అన్ని పనులు పూర్తి కావాలన్నారు. జిల్లాతో పాటు పొరుగు జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు రానున్నట్లు తెలిపారు. విజయవాడలోని 3 నియోజక వర్గాల నుంచి 20వేల మంది కార్యక్రమానికి హాజరు కానున్నారని, తిరువూరు, మైలవరం, నందిగామ, జగ్గయ్యపేట నియోజక వర్గాల నుంచి వచ్చే వారికి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ద్వారా ఏర్పాట్లు నిరంతరం పర్యవేక్షిస్తుండాల, ఎక్కడికక్కడ వైద్య శిభిరాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. నోడల్ అధికారులు, ప్రోటో కాల్ లైజనింగ్ అధికారులు, రేట్ అధికారులు, హోటల్ లైజనింగ్ అధికారులు దృష్టిపెట్టాలని ఆదేశించారు. వేసవి నేపథ్యంలో తాగునీటిని అందుబాటులో ఉంచాలని, ఓ ప్రణాళిక ప్రకారం విదులు నిర్వర్తించేందుకు సిద్దంగా ఉండాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీఆర్వో లక్ష్మినరసింహం, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

నేడు జగ్గయ్యపేటలో మేడేకు దోనేపూడి శంకర్

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : మేడే కార్మిక దినోత్సవాన్ని పట్టణంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు మాశెట్టి రమేష్‌బాబు, పోతుపాక వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని సీపీఐ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం వద్ద మరియు కార్మికనగర్‌లోని యూనియన్ కార్యాలయాల వద్ద ఏఐటియుసి జెండాలను ఆవిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 8 గంటలకు పాత మున్సిపల్ కార్యాలయం నుండి భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్య అతిథిగా ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ పాల్గొంటున్నారని, కార్మికులంతా పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని వారు కోరారు.

శిరీషకు ఎంపీ చిన్ని అభినందన

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : న్యూఢిల్లీలోని ఇందిరా గాంధీ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఏప్రిల్ 25 నుంచి 27 వరకు నిర్వహించిన 2వ ఏషియన్ యోగాసన స్పోర్ట్స్ ఛాంపియన్ షిప్‌లో బంగారు పతకం సాధించిన బి.శిరీష ను విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) అభినందించారు. సీనియర్- ఏ విభాగంలో ఆర్టిస్టిక్ పెయిర్ విభాగంలో బంగారు పతాకాన్ని సాధించిన శిరీష గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో బుధవారం ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)ను కలవటం జరిగింది. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ యోగా లో బంగారు పతకం సాధించిన శిరీషను అభినందించటమే కాకుండా శాలువాతో సత్కరిం చారు. శిరీష ఆంధ్రప్రదేశ్ తరుపున పోటీ చేసి ఇండియా యోగాసన టీమ్ కి వైస్ కెప్టెన్ గా ఎన్నికైనందుకు ప్రత్యేకంగా ప్రశంసించారు.భవిష్యత్తులో ఇండియా తరుపున పోటీ పడి అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించి రాష్ట్రానికి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు.

ముగిసిన శ్రీ చైతన్య రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ మీట్

విశాలాంధ్ర-విజయవాడ: శ్రీ చైతన్య స్కూల్స్ నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ స్టోర్ట్స్ మీట్ ముగింపు ఉత్సవాన్ని ఘనంగా ముగించారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జోన్స్ నుండి వచ్చిన 1500మంది పైగా శ్రీ చైతన్య విద్యార్థులు బుధవారం గోసాలలో నిర్వహించిన పోటీలలో అత్యంత ఉత్సహాంగా పాల్గొన్నారు. వాలీబాల్, త్రో బాల్, షటిల్ బ్యాడ్మింటన్, 100మీటర్లు పరుగు, షాట్‌పుట్ వంటి అంశాలలో పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ ఛైతన్య స్కూల్స్ ఈజీఎం మద్దినేని మురళీ కృష్ణ మాట్లాడుతూ నాణ్యమైన విద్యతతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇస్తూ తమ విద్యార్థులను ఇష్టమైన క్రీడలలో శిక్షణ ఇస్తూ వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది తల్లిదండ్రుల మన్ననలు శ్రీ చైతన్య విద్యాసంస్థలు పొందుతుందని తెలిపారు. అనంతరం ఈ పోటీలలో చాంపియన్‌షిప్‌గా నిలిచిన విజయవాడ బ్రాంచెస్ టీంకు, వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేశారు. రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ మీట్‌లో విజేతలుగా నిలిచిన విద్యార్థులను స్కూల్స్ డైరెక్టర్ సీమ అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ రీజినల్ ఇన్‌చార్జిలు, పీఈటీ రాజశేఖర్, జోనల్ అకాడమీ కోఆర్డినేటర్లు, జోనల్ పీఈటీలు, ప్రిన్సిపాల్స్, డీన్స్ పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమమే సీఎం చంద్రబాబు లక్ష్యం

మేడే శుభాకాంక్షలు తెలిపిన ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)

విశాలాంధ్ర-విజయవాడ : రాష్ట్రంలోని కార్మికులు, కర్షకులు, శ్రామికులు తమ శ్రమను ధారపోస్తూ దేశ, రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములుగా పని చేస్తున్న కార్మికుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారు. ఉత్పత్తి, సేవారంగాలను బలోపేతం చేసే దిశగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన పారిశ్రామిక విధానం. తిరిగి కార్మికుల, పేదల జీవితాల్లో వెలుగు నింపుతుంది. మేడే సందర్భంగా కార్మిక, శ్రామిక,కర్షక లోకానికి ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) మేడే శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ఒక ప్రకటన విడుదల చేశారు. కార్మికులు సంక్షేమంతో వర్ధిల్లినప్పుడే సమాజ ప్రగతి సాధ్యం. ఎన్డీయే కూటమి ప్రభుత్వం కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుంది. ఉచిత ఇసుకవిధానాన్ని అమల్లోకి తీసుకువచ్చి కార్మికులకి అండగా నిలబడింది. వారి జీవితాల్లో వెలుగులు నింపింది. అలాగే రాష్ట్రంలోని ప్రతి కుటుంబం ఆర్థికంగా వృద్ధి సాధించేందుకు కుటుంబానికో పారిశ్రామికవేత్తగా ఉండాలన్న ఆశయంతో సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారు. అలాగే సమాజంలో పేదరికాన్ని సమూలంగా నిర్మూలించాలనే లక్ష్యంగా సీఎం చంద్రబాబు చేపట్టిన పీ4 విధానం పేదలు, కార్మికుల కుటుంబాలకు చేయూతగా మారిందన్నారు.

అమరావతి నిర్మాణంలో భాగస్వామ్యులు

కావాలి: ఎమ్మెల్యే కుమార్ రాజా

విశాలాంధ్ర-పెదపారుపూడి : అమరావతి నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని అందుకు అమరావతిలో పర్యటించడానికి వస్తున్న ప్రధానమంత్రి కి స్వాగతం పలకడానికి పామర్రు నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా బుధవారం అన్నారు. మండలంలోని వెంట్రప్రగడ ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ముఖ్య నాయకుల సమావేశం గొరిపర్తి రవి కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టిడిపి,బిజెపి, జనసేన పార్టీల మండల, గ్రామాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొని అమరావతే రాజధానిగా నిర్మించడానికి ప్రధాన మంత్రి గ్రహించే విధంగా ప్రజాబలం చూపించటానికి తరలిరావాలని కుమార్ రాజా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబు, టిడిపి సీనియర్ నేత సూరపనేని వెంకట సత్యనారాయణ, జెడ్పిటిసి మాజీ సభ్యులు చిలక ఆంజనేయులు, నియోజకవర్గ నాయకులు దగాని లెనిన్, తదితరులు పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్య!

విశాలాంధ్ర-కంచికచర్ల: భర్త తనను, తన కుమారుడిని సరిగా పట్టించుకోవటం లేదని మనస్థాపంచెందిన వివాహిత మహిళ ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన కంచికచర్ల మండలం కీసర గ్రామంలో చోటుచేసుకుంది. కంచికచర్ల ఎస్ ఐ బోనగిరి రాజు తెలిపిన వివరాల ప్రకారం పసుపులేటి లక్ష్మి హర్షితకు కీసర గ్రామానికి చెందిన శ్రీనివాసరావుతో నాలుగు సంవత్సరాల క్రితం ప్రేమ వివాహమైంది. శ్రీనివాసరావు స్థానికంగా మినరల్ వాటర్ టిన్స్ పంపిణీ చేస్తుంటాడు. వివాహం జరిగిన తర్వాత లక్ష్మి హర్షితకు మొదటకాన్పులో ఆడపిల్ల జన్మించింది.కొద్ది నెలలకే ఆ పాప మృతి చెందింది. తర్వాత వీరికి బాబు జన్మించాడు.బాబుకు 7 నెలలు అయితే పుట్టిన బిడ్డ అనారోగ్యంగా ఉండటంతో ఆసుపత్రికి తీసుకువెళ్లాలని పలుమార్లు భర్త శ్రీనివాస్ ను ఒత్తిడి చేసింది.వేసవికాలం కావడంతో వాటర్ టిన్స్ పంపిణీ బిజీలో భర్త సరిగా తనని, తన బాబుని పట్టించుకోవడంలేదని బుధవారం మధ్యాహ్నం 12:30 గంటల ప్రాంతంలో ఇంట్లో ఫ్యాన్ కు చీరతో ఉరేసుకొని మృతి చెందింది. కంచికచర్ల ఎస్ఐ రాజు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ప్రధాని సభ విజయవంతం చేద్దాం

విశాలాంధ్ర-పమిడిముక్కల: రాజధాని నిర్మాణం రాష్ట్ర ప్రగతికి సోపానమని మే2న జరిగే ప్రధాన మంత్రి నరేంద్రమోడీ సభ ని అందరం విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్సీ పామర్రు నియోజకవర్గ పరిశీలకులు బుద్ద నాగ జగదీశ్వర రావు కోరారు.బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధాని మోడి రాష్ట్ర రాజధాని పునర్నిర్మాణానకి రూ.43 వేలు కోట్లు పనుల పునః ప్రారంభిస్తారని, అధికారులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు పాల్గొనలని మండలానికి కార్లు20 , బస్సులు 20 ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వెంకటేశ్వర రావు ఎ.పిఎం.వేంకటేశ్వర్లు,ఎఓ గణేష్ రెడ్డి డిసి చైర్మన్ నాదెళ్ల సుబ్రహ్మణ్యం తెదేపా సీనియర్ నాయకులు రాజులపాటి శ్రీనివాస రావు జక్కా శ్రీనివాస రావు వేల్పూరు సర్పంచ్ రత్నం దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

హంస అసోసియేషన్ అధ్యక్షుడిగా రామాంజనేయులు

విశాలాంధ్ర-కూచిపూడి : హంస(ఆంధ్రప్రదేశ్ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్) అసోసియేషన్ మొవ్వ తాలూకా కమిటీ ఆవిర్భావ సమావేశం బుధవారం మొవ్వ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హంస అసోసియేషన్. రాష్ట్రఅధ్యక్షులు అరవ పాల్ (విజయవాడ)పాల్గొని నూతన తాలూకా కమిటీని అభినందించి ఉమ్మడి కృష్ణా జిల్లాలో జరిగేహంస అసోసియేషన్ కార్యకలాపాలు మరింత బలోపేతమై చురుగ్గా సాగేందుకు దోహదపడాలనేఆశాభావం వ్యక్తం చేశారు. మొవ్వ, ఘంటసాల మండలాల పరిధిలో కొనసాగే మొవ్వ తాలూకా హంస అసోసియేషన్. తొలిఅధ్యక్షులుగా కె రామాంజనేయులు (మొవ్వ) తాలూకా కార్యదర్శిగా కొల్లి విజయకుమారి(మొవ్వ) అసోసియేట్ ప్రెసిడెంట్‌గా ఎల్ .రత్నకుమారి, (ఘంటసాల) ఉపాధ్యక్షురాలుగా డి వసుంధర (మొవ్వ) సంయుక్త కార్యదర్శిగా జే. ఏడుకొండలు (ఘంటసాల), బాపమ్మ (మొవ్వ), మహిళా కార్యదర్శిగా డి. శ్రీలక్ష్మి(మొవ్వ) కోశాధికారిగా.వి. కృష్ణవేణి(మొవ్వ) ఎన్నికైనట్లుగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట కోశాధికారి వై శ్రీనివాస్, ఉమ్మడి కృష్ణా జిల్లా సెక్రటరీ పి వి రమణ, విజయవాడ సిటీ అధ్యక్షులు జే సరోజినీ,జిల్లా వైస్ ప్రెసిడెంట్ యల్. వనిత, మరొకవైస్ ప్రెసిడెంట్ కే ఏ యల్ ప్రసన్న పాల్గొన్నారు.

మోదీ సభకు జనం తరలింపు బాధ్యతలు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: ఈ నెల 2వ తేదీన అమరావతిలో నిర్వహించనున్న ప్రధాని మోదీ సభకు జనం తరలింపు బాధ్యతను అధికారులు గ్రామ సచివాలయ ఉద్యోగులకు అప్పగించారు. ఈ మేరకు ఎంపీడీవో సిహెచ్.చిన్న రాట్నాలు సచివాలయ ఉద్యోగులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ప్రతి గ్రామం నుంచి వాహనాల ఏర్పాటు, ప్రజల తరలింపుపై దృష్టి సారించాలని ఆయన సూచించారు.

ఘల్లు ఘల్లు మన్న మువ్వల సవ్వడి

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : అంతర్జాతీయ నృత్య దినోత్సవం సందర్భంగా శ్రీ నటరాజ రామకృష్ణ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో బుధవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి నగరంలోని యువ నాట్యాచార్యుల సమ్మేళనంతో దాదాపు 250 మంది కూచిపూడి, ఆంధ్ర నాట్య, భరతనాట్య ప్రదర్శనలతో కళా వేదిక ఘల్లు ఘల్లు మంటూ మువ్వల సవ్వడితో అలరారింది. సిద్ధార్థ ఆడిటోరియంలో జరిగిన ఈ నాట్య సమ్మేళనం ప్రముఖ ఆంధ్ర నాట్యాచార్యులు, పిళ్ళా ఉమామహేశ్వర పాత్రుడు నేతృత్వంలో నాట్యాచార్యులు పి హేమంత్ కుమార్, గోనుగుంట శైలశ్రీ, పద్మశ్రీ హేమంత్, చిముడూరి అజయ్ కుమార్, యల్లా జోశ్యుల అనురాధ, సప్పా శివకుమార్, మాగులూరి త్రినాథాచారి తదితరులు నిర్వహణ చేశారు. వేదికపై నాట్య గురువులకు సత్కారం, చిన్నారులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ద్వారకా జయలక్ష్మి, హవీషా చౌదరి,అనూష నాయుడు, తన్మయి, లేఖ్య భరణి, మేఘన, ప్రణతి, ఆర్ శ్రీనివాసరావు, తేజస్వి, సత్యానందిని తదితర 21 మంది పలు శాస్త్రీయ నాట్యాంశాలను రమణీయంగా ప్రదర్శించి నటరాజుకు నాట్య నీరాజనాలర్పించారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నాటక రంగ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, ముఖ్య అతిథులుగా శారదా రామకృష్ణ, డాక్టర్ ఎం రమేష్, పివి భాస్కరశర్మ, రామిశెట్టి కొండలరావు, డాక్టర్ చింతా రవి బాలకృష్ణ, డాక్టర్ వాండ్రాసి శ్రవణ్ కుమార్, గుజ్జారి అప్పారావు తదితరులు పాల్గొని భారతీయ శాస్త్రీయ నాట్యానికి ఉత్కృష్టమైనదని, వాటిలో దక్షిణాదిన కూచిపూడి, భరతనాట్యం, ఆంధ్ర నాట్యం ప్రపంచ దేశాలలో ప్రత్యేకమైన గుర్తింపు కలిగి భారతదేశ కీర్తిని ఇనుమ డింప చేశాయని, కళలు మానసిక ఆనందాన్ని కలిగిస్తాయని అటువంటి వాటిలో శారీరకదారుఢ్యాన్ని కూడా నృత్యం కలిగిస్తుందన్నారు.

ఆడపిల్లలు చదువులో రాణించాలి

నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : ఆడపిల్లలు చదువులో అత్యుత్తమ స్థాయిలో రాణించాలని నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక కస్తూరిబాయిపేటలోని నవోదయ పబ్లిక్ స్కూల్ విద్యార్థి ఈ విద్యా సంవత్సరం పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో జిల్లా ఫస్ట్ ర్యాంకు సాధించిన కొల్లి స్వాతిని నగర మేయర్ భాగ్యలక్ష్మి బుధవారం అభినందించారు. ఈ సందర్భంగా స్వాతికి మేయర్ ద్వారా రూ.5116 నగదును బహుమతిని అందజేసి అనంతరం సన్మానించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఆడపిల్లలందరూ చదువులోనే కాకుండా అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని, చదువలలో మొదటి ర్యాంక్ సాధించిన స్వాతి అందరికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు అల్లూరి శ్రీధర్‌రెడ్డి, ఉపాధ్యాయురాలు గుజ్జరి ఈశ్వరి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

పరిశుభ్రతపై రాజీలేదు : కమిషనర్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగర పరిశుభ్రతపై రాజీ పడేది లేదని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. కమిషనర్ నగర పర్యటనలో భాగంగా మహాత్మాగాంధీ రోడ్, రామవరప్పాడు రింగ్, నేషనల్‌హైవే ప్రాంతాల్లో బుధవారం పర్యటించి క్షేత్రస్థాయిలో పారిశుధ్య నిర్వహణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య నిర్వహణలో ఎలాంటి లోపం ఉండరాదని, సంబంధిత అధికారులు ప్రతి రోజు సకాలంలో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రధాన రహదారులు, జంక్షన్లు, మార్కెట్ ప్రాంతాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అధికారులు, కార్మికులు సమన్వయంతో పనిచేసి నగరాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. రోడ్లపై చెత్త వేయడం, అనధికారికంగా వ్యర్థాలు పడేయడం వంటివి నివారించాలని హెచ్చరించారు. నగర ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు.

కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్,
కొసమట్టం సిటీ సెంటర్, ఫ్లోర్ నెం. 4 అండ్ 5,
టి.వి. రోడ్డు, కొట్టయమ్, కేరళ-686001

బంగారు ఆభరణముల వేలం ప్రకటన

కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్.,

ఇందుమూలముగా మీకు తెలియజేయడమేమనగా ఇక్కడ కొసమట్టం ఫైనాన్స్‌లో బంగారం మీద ఋణం, వడ్డీ కట్టక గడువు సమయం మించిపోయిన బంగారము క్రింద తెలుపబడిన జి.యల్.నెంబర్ల ప్రకారం బహిరంగంగా వేలం వేయుచున్నాము. ఈ వివరములు ముందే మేము మీకు రిజిష్టరు లెటర్స్ ద్వారా తెలిపియున్నాము. ఇదే వివరాలు ఏదైనా బ్రాంచిలో వేలము వేయుచున్నామో అదే బ్రాంచిలో జి.యల్.నెంబర్ల ప్రకారం నోటీసు బోర్డులో పెట్టడం జరిగింది.

బంగారం వేలం వేయు స్థలం : వేలం వేయు బంగారం వివరములు :

కృష్ణా సరిధి : కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్, మాచవరం బ్రాంచి, డోర్ నెం. 32-26-12/బి/2, కార్మికనగర్, పోస్టాఫీస్ ఎదురుగా, మాచవరం, విజయవాడ-520 004. **ఫోన్ : 0866-2435459, తేది: 17-05-2025 ఉదయం 9:30 గంటలకు**

అజిత్ సింగ్ నగర్ : 10985 11023 11042 11053 11055 11069 11074 11102 11103 11107 11134 11135 11148 11159 11208 11236 11270 11280 11292 11296 11302 11386 11424 11430 11450 11460 11467 11474 11502 11545 11549 11564 12183 12184 12193 12215 12225 12261 12281 12295 12296 12298 12302 12330 12336 12337 12365 12368 12373 12378 12379 12405 12411 12412 12419 12421 12425 12432 12434 12441 12446 12447 12464 12467 12469 12474 12487 12529 12533 12535 12542 12549 12555 12566 12597 12612 12619 12637. **గన్నవరం :** 1837 1944 2024 2074 2501 2591 2669 2694 2714 2715.. **గుడివాడ:** 5493 5530 5561 5922 5926 5936 5950 5964 6021 6040 6097 6147 6159 6187 6215 6219 6222. **హనుమాన్ జంక్షన్ :** 599 914 1042 1118 1132. **మాచవరం :** 13648 13669 13962 13976 14002 14032 14086 14110 14115 14118 14145 14154 14155 14851 14870 14945 14992 14993 14994 15097 15103 15131 15138 15152 15158 15184 15189 15196 15205 15229 15242 15262 15267 15271 15284 15317 15335 15336. **మచిలీపట్నం:** 13766 14622 14768 15078 15185 16415 16904 16923 16943 16955 16963 16965 16966 16975 16979 16982 16997 16999 17005 17006 17013 17021 17053 17070 17166 17214 17238 17275 17293 17348 17382 17408 17482 17497 17553 17655 17686 18437 18559 18583 18594 18639 18662 18676 18728 18730 18766 18790 18812 18813 18837 18843 18846 18851 18871 18872 18886 18887 18895 18906 18918 18924 19017 19054 19116 19119 19126 19132 19201 19220 19282. **నూజివీడు :** 15979 16015 16020 16057 16089 16109 16126 16132 16143 16148 16153 16293 16361 16371 16386 16388 16547 17265 17271 17275 17278 17286 17287 17301 17345 17361 17367 17369 17376 17386 17388 17393 17410 17416 17422 17425 17448 17449 17458 17478 17479 17483 17494 17535 17539 17609 17652 17704 17718. **తిరువూరు :** 5763 5778 5792 5799 5816 5822 5834 5835 5856 5889 5905 5975 6030 6056 6141 6736 6744 6747 6771 6773 6776 6827 6866 6876 6877 6902 6933 6934 6960 6970 6989 6992 6993 6997 7003 7016 7034 7035 7086 7177 7178 7187. **ఉయ్యూరు:** 26562 26593 26640 26646 26647 26681 26691 26714 26724 26729 26730 26732 26739 26742 26795 26797 26803 26886 26897 27054 27056 27070 27071 27072 27137 27182 27413 27425 27434 27462 27492 27503 27633 29022 29124 29128 29158 29203 29267 29315 29323 29352 29375 29422 29423 29425 29446 29495 29500 29501 29512 29525 29545 29571 29590 29597 29600 29625 29652 29664 29675 29677 29679 29697 29698 29700 29701 29708 29717 29718 29720 29722 29738 29739 29757 29765 29771 29809 29810 29811 29830 29833 29855 29964 29973 29993 30030 30040 30042 30067 30115 30140 30191 30208 30219 30237 30294 30300 30307 30329 30375 30379 30403 30435 30448 30453 30455 30457.

నోట్: 1) వేలంలో పాల్గొనదలచినారు రూ. 1,00,000/- కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్ పేరుపైన ఆర్‌టిజిఎస్ లేదా డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా ఉ. 11. గం. లోపు డబ్బు డిపాజిట్ చేయాలి. వేలం తరువాత ఎవరు డిపాజిట్ చేస్తారో వారికి డబ్బు వెనక్కి ఇవ్వబడును. (2) వేలానికి వచ్చినవారు గుర్తింపు కార్డు, లే రెసిడెన్స్ ప్రూఫ్ కచ్చితంగా తీసుకుని రావాలి. లిస్ట్‌లో వున్న మొత్తం బంగారం చెప్పినరోజు వేలం వెయ్యకపోతే మరుసటి రోజు ఆఫీసు పనిచేయు వేళల్లో బంగారు వేలం వేయడానికి, వేలం సమయాన్ని ఎటువంటి నోటీసు ఇవ్వకుండా మార్చడానికి మా కంపెనీకి పూర్తి అధికారం ఉంది. వేలంలో బంగారం తీసుకున్న వారు 5 శాతం అదేరోజు కట్టాలి. ఒక వారం రోజులలో మిగతా నగదు కట్టి బంగారం తీసుకుని వెళ్ళాలి. తేదీ, స్థలం మార్చుటకు కంపెని వారికి సర్వహక్కులు కలవు. పూర్తి వివరాల కోసం **16-05-2025**వ తేదీ లోపు సంప్రదించగలరు. ఫోన్ : **0866-2435456**

తేది: 01-05-2025 విజయవాడ. అథరైజ్డ్ ఆఫీసర్, కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్.

రాజధాని ఆకాంక్షలు సాకారం : పట్టాభి

విశాలాంధ్ర-అవనిగడ్డ: రాష్ట్ర ప్రజల రాజధాని ఆకాంక్షలను చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సాకారం చేస్తుందని, ఈ పనులు ప్రారంభించేందుకు వస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి కృతజ్ఞతగా సభను జయప్రదం చేయాలని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి అన్నారు. మంగళవారం సాయంత్రం అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో ప్రధాని నరేంద్ర మోడీ సభను విజయవంతం చేసేందుకు పార్టీ పరంగా తీసుకోవాల్సిన కార్యక్రమాల గురించి సమన్వయ కమిటీతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టాభి మాట్లాడుతూ రూ.45 వేల కోట్లతో రాజధాని అమరావతి పనులను ప్రధాని మోడీ ప్రారంభిస్తున్నారని, ఐదేళ్ల వైసీపీ పాలనలో నిలిచిపోయిన అమరావతి రాజధాని పనులను కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత చంద్రబాబు సారధ్యంలో పనులు పునఃప్రారంభమవుతున్నాయన్నారు. అవనిగడ్డ నియోజకవర్గం నుంచి పార్టీ కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమానికి తరలివచ్చేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని సూచించారు. నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు పర్యవేక్షణతో జరిగిన ఈ కార్యక్రమంలో దివి మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు మెండు లక్ష్మణరావు, నతతుడుటి జనార్ధనరావు, బండే శ్రీనివాసరావు, తుమ్మల చౌదరిబాబు, మత్స్యకార సంఘ నేత లకనం నాగాంజనేయులు, పార్టీ సీనియర్ నేతలు బండే కనకదుర్గ, కర్రా సుధాకర్, మాచవరపు ఆదినారాయణ, గొర్రెపాటి వెంకట రామకృష్ణ, మోర్ల జయలక్ష్మి, పార్టీ ముఖ్య నేతలు, సమన్వయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నేడు ఎన్టీఆర్ పించన్లు

విశాలాంధ్ర-కూచిపూడి : మే 1వ తేదీ నుంచి గ్రామాల్లో పంపిణీ జరిగేఎన్టీఆర్ భరోసా పెన్షన్ కానుకగా మొవ్వ మండలానికి 7,962 పెన్షన్లు కేటాయించగా దాని కోసం రూ.3,60,00,500 విడుదలయ్యాయి. ప్రభుత్వం నగదును ఆయా సచివాలయాల పరిధిలోని బ్యాంకులకు జమచేయడంతో బుధవారం సాయంత్రానికిసచివాలయాల వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు డ్రా చేసి పంపిణీ చేసే సిబ్బందికి అందజేశారు. దీనిలో భాగంగా మొవ్వ మండలంలోని 16సచివాలయాలకు విడుదలైనపెంక్షనువివరాలు ఇవే.. అవురుపూడి సచివాలయానికి 395, అయ్యంకికి 490, భట్లపెనుమర్రుకు 517, చినముత్తేవికి339,కాజ-1కు 657,కాజ-2కు 559, కోసూరుకు 884,కూచిపూడికి 578, మంత్రిపాలెంకు 348, మొవ్వ-1కు460,మొవ్వ-2కు 383, నిడుమోలుకు 556, పెదముత్తేవికి589,పెదపూడికి 697, పెదసనగల్లుకు 510, వేములమడ సచివాలయానికి 451మంజూరైనాయి.

నేటి నుండి గ్రామీణ బ్యాంకుల విలీనం

విశాలాంధ్ర-కృత్తివెన్ను : 1 నుండి ఆంధ్రప్రదేశ్ లోని నాలుగు గ్రామీణ బ్యాంకులు విలీనమై ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు పేరుతో కార్యకలాపాలు నిర్వహించనున్నట్లు సీతనపల్లి సప్తగిరి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ వరుణ్ సాగర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటివరకు రాష్ట్రంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస బ్యాంక్, సప్తగిరి గ్రామీణ బ్యాంక్, చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్, ఆంధ్రప్రదేశ్ ప్రగతి గ్రామీణ బ్యాంకులను ఒక రాష్ట్రం - ఒకే బ్యాంకు విధానంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం విలీనం చేసి ఒకే బ్యాంకు గా రూపొందించినట్లు ఆయన తెలిపారు. ఖాతాదారులకు ఇప్పటివరకు జరుగుతున్న సేవలలో ఎటువంటి మార్పులు ఉండవని ఆయన తెలిపారు. అదనంగా సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి మరింత మెరుగైన బ్యాంకు సేవలను ఖాతాదారులకు అందించేందుకు ప్రభుత్వం ఈ చర్య తీసుకున్నట్లు ఆయన వివరించారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకారంతో గ్రామీణ బ్యాంకు కార్యకలాపాలను నిర్వహిస్తుందని ఆయన వివరించారు. ప్రజలందరూ ఈ మార్పులు గమనించి సహకరించవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

శ్రీ శ్రీ సాహిత్యం ప్రజాహితం

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : శ్రీ శ్రీ సాహిత్యం ప్రజాహితమైనదని, అభ్యుదయ కవి అని, పీడిత ప్రజల సమస్యలను కవిత్వం ద్వారా చాటిచెప్పిన మహోన్నత కవితా శిఖరం అని సామాజిక వేత్త వేముల హజరత్తయ్య గుప్తా అన్నారు. శ్రీ శ్రీ 115 వ జయంతి సందర్భంగా తుమ్మలపల్లి కళాక్షేత్రం ప్రాంగణంలో శ్రీ శ్రీ విగ్రహానికి నివాళులు అర్పించిన అనంతరం శ్రీ శ్రీ వివిధ కోణాలలో వెలువరించిన పుస్తకాలను వివిధ సాహితీ ప్రియులు ఆవిష్కరించారు. శ్రీ శ్రీ మహాప్రస్థానం వజ్రోత్సవం సందర్భంగా ఎక్సరే సంస్థ ఆధ్వర్యంలో ఎస్ అశోక్ కుమార్ వివిధ రచయితల మనోభావాలతో రూపకల్పన చేసిన ఘంటసాల గళం లో శ్రీ శ్రీ కలం, జ్వాలా తోరణం, శ్రీ శ్రీ పద్యపానం, విభిన్న గళాలలో శ్రీ శ్రీ కలం, బాలు గళం లో శ్రీ శ్రీ కలం, మార్గదర్శి శ్రీ శ్రీ,, శ్రీ శ్రీ హాస్యం, రెండు నూర్ల శ్రీ శ్రీ లాంటి వివిధ పుస్తకాలను ఆవిష్కరించారు. కొల్లూరి అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో ప్రముఖ సాహితీ వేత్త లు దివికుమార్, అరుణకుమార్, ఆంజనేయరాజు, లక్ష్మయ్య, అజయ్, జమీందారు, మండేపు ప్రసాద్, సర్వజిత్, శైలజ ,జయశ్రీ , తదితరులు పాల్గొన్నారు.

మేడే వేడుకలకు ఏర్పాట్లు

విశాలాంధ్ర, విస్సన్నపేట టౌన్: విస్సన్నపేటలో మేడే దినోత్సవాన్ని పురస్కరించుకుని వేడుకలకు ఏర్పాట్లు చేస్తున్నట్లు సీపీఐ మండల కార్యదర్శి ఎం.త్యాగరాజు, ఏఐటీయూసీ నాయకుడు శ్రీనివాసరావు తెలిపారు. వేడుకల్లో భాగంగా స్థానిక బస్టాండ్ సెంటర్ నుంచి ప్రదర్శన ఏర్పాటు చేయనున్నామన్నారు. ప్రతి కూడలిలో అరుణపతాకాల ఆవిష్కరణతో సాగే ఈ ప్రదర్శన ఏఐటీయూసీ భవనం వరకు కొనసాగుతుందన్నారు.

గోశాలను నిర్మిస్తాం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ప్రతి అసెంబ్లీ నియోజకవర్గాలలో ఒక గోశాలను నిర్మించటంతో పాటు గోవును రాజ్యమాతగా ప్రకటించి గోవులను సంరక్షించాలనే లక్ష్యంతో ముందుకు సాగాలని గో సేవా సంరక్షణ రాష్ట్ర అధ్యక్షులు అజయ్ వర్మ ఠాగూర్ పిలుపునిచ్చారు. జ్యోతి విరాట్ ఉత్తర శారదా పీఠాధిపతి అవిముక్తేశ్వర నంద శంకరాచార్య స్వామి ఆధ్వర్యంలో ఏర్పడిన గో సేవా సంరక్షణ ఆంధ్రప్రదేశ్ మొదటి రాష్ట్రస్థాయి సమావేశం బుధవారం గాంధీనగర్‌లోని ఐలాపురం హోటల్‌లో ఆయన అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థ నిర్మాణంలో భాగంగా నియమింపబడిన ఆంధ్రప్రదేశ్లోని 25 పార్లమెంటరీ నియోజకవర్గం అధ్యక్షులకు నియామక పత్రాలను అందించడం జరిగిందన్నారు. రాబోయే కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని పార్లమెంటు నియోజకవర్గం అసెంబ్లీ నియోజకవర్గాలకు మండలాలకు,గ్రామాలకు గో సేవ సంరక్షణ కమిటీలను ఏర్పాటు చేసుకోవాలని తీర్మానం చేశామన్నారు. అంతేకాకుండా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గాలలో ఒక గోశాలను నిర్మించి 108 గోవులతో సంరక్షించే విధంగా లక్ష్యాలు నిర్మించుకోవాలని సమావేశంలో నిర్ణయించామన్నారు.. ఈ కార్యక్రమంలోఉమ్మడి కృష్ణాజిల్లా జనసేన పార్టీ కార్యదర్శి రావుల రాజేంద్రప్రసాద్ ,బొలిశెట్టి వంశీకృష్ణ, సోడిశెట్టి కృష్ణ,లకనం శ్యాం ప్రసాద్, పార్లమెంట్ ఇంచార్జ్‌లు ఇల్లూరి సుగుణబాబు, నల్లల రామకృష్ణ, శెట్టి రామకృష్ణ,వినోద్ కుమార్ వర్మ, ఎమ్ శాలిని,కే మాధవరావు పాల్గొన్నారు.

అమరావతికి 150 బస్సులు

విశాలాంధ్ర-తిరువూరు: అమరావతి రాజధాని నిర్మాణ రెండో దశ శంకుస్థాపన కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాజధానికి వస్తున్న సందర్భంగా తిరువూరు నియోజకవర్గం నుంచి 150 బస్సుల మరియు కూటమి నాయకులు మరో వెయ్యి కారులో అమరావతి పునర్నిర్మాణ కార్యక్రమానికి రానున్నట్టు ఎమ్మెల్యే కొలకపూడి శ్రీనివాసరావు బుధవారం మధిర రోడ్డులోని కనక రెసిడెన్సియల్ లో జరిగిన కూటమి నాయకుల సమావేశంలో తెలిపారు. ఈ సమావేశంలో పట్టణంలో కూటమి నాయకుల రాష్ట్ర ఆర్గానిక్ ప్రొడక్ట్ కార్పొరేషన్ ఛైర్మన్ శావల దేవదత్,రాష్ట్ర గౌడ కార్పొరేషన్ ఛైర్మన్ గురుమూర్తి,తిరువూరు నియోజకవర్గ టిడిపి పరిశీలకులు సుఖవాసి శ్రీనివాసరావు, బిజెపి నాయకులు నాగలక్ష్మి, పోలె శాంతి, రామచంద్ర రావు,జనసేన నియోజకవర్గ సమన్వయ కర్త మనుబోలు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

శ్రీ శ్రీ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-జగ్గయ్యపేట: రసమయి సాహితీ సమితి జగ్గయ్యపేట ఆధ్వర్యంలో జగ్గయ్యపేటలోని ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయంలో మహాకవి శ్రీరంగం శ్రీనివాస రావు (శ్రీ శ్రీ) 115వ జయంతి ఘనంగా నిర్వహించారు. రసమయిసాహితీ సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రముఖ కవి రచయిత దోసపాటి నాగేశ్వరరావు శ్రీశ్రీ గురించి మాట్లాడుతూ 1910 ఏప్రిల్ 30వ తేదీన శ్రీరంగం శ్రీనివాసరావు విశాఖపట్నంలో జన్మించి 7 సంవత్సరాలకే ప్రభవఅనేకాన్ని రచించారనీ, ఇంతింతై వటుడింతై అన్నట్లుగా కవితా రంగంలో దినదిన ప్రవర్తమానం అవుతూ అరసం , విరసం అధ్యక్షునిగాపనిచేశారని కష్టజీవుల కన్నీళ్ళకు కవితా రూపం ఇచ్చారని, ఆయన రాసినటువంటి మహాప్రస్థానం సాహితీ లోకంలో చిరస్థాయిగానిలిచిపోతుందనీ అన్నారు. ఈకార్యక్రమంలో సాహితీ సమితి సభ్యులు నివాస్ ,వెంకయ్య ఈశ్వర్, సిలార్ జానీ బాబ్జి కోట ప్రభుజీరావు, విల్సన్ బాబు, గ్రంథాలయ సిబ్బంది ఆలేటి ప్రభ బీడీసీ రమేష్, రాము, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం

విశాలాంధ్ర-పెడన : పెడన మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం వాయిదా పడింది. 27 అంశాలతో కూడిన అజెండాతో కౌన్సిల్ అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశం ప్రారంభం కాకముందే 9వ వార్డు వైసీపీ కౌన్సిలర్ గరికి ముక్కు చంద్రబాబు లేచి పైడమ్మ లేఅవుట్ సమీపంలో ఆక్రమణకు సంబంధించిన అంశాన్ని వచ్చే సమావేశంలో ఎజెండాలో పెడతానని హామీ ఇచ్చి ఈ సమావేశంలో ఎజెండాలో ఎందుకు పెట్టలేదని కమిషనర్ను ప్రశ్నించారు. దీనిపై కమిషనర్ బదిలిస్తూ జీవో నెంబర్ 624 అనుసరించి ప్రభుత్వ పరిధిలో విచారణలో ఉన్నందున ఆక్రమణకు సంబంధించిన అంశాన్ని అజెండాలో చేర్చలేదని అన్నారు. 2019 నాటి 624 జీవో ఇప్పుడు గుర్తుకు వచ్చిందా అని చంద్రబాబు కమిషనర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలోనే ఆక్రమణ అంశాన్ని టేబుల్ అజెండాగా చేర్చాలని చంద్రబాబు డిమాండ్ చేశారు. 624 జీవో అనుసరించి ప్రభుత్వ పరిధిలో విచారణలో ఉన్న అంశాన్ని అజెండాలో చేర్చటం సాధ్యం కాదని కమిషనర్ స్పష్టం చేశారు. ఈ అంశంపై ఎనిమిదో వార్డ్ వైసిపి కౌన్సిలర్ కటకం ప్రసాద్ మాట్లాడుతూ ఆక్రమణ అంశాన్ని అజెండాలో చేర్చడానికి ఎందుకు వెనుకాడుతున్నారని కమిషనర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆక్రమణ అంశాన్ని అజెండాలో చేర్చకుండా సర్వీస్ రూల్స్ విరుద్ధంగా వ్యవహరిస్తున్న కమిషనర్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ డి.ఎం.ఏ లకు ఫిర్యాదు చేయాలని అందాక సమావేశం వాయిదా వేయాలని చంద్రబాబు కటకం ప్రసాద్ లు ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన ఛైర్పర్సన్ కటకం నాగకుమారిని కోరగా వారి కోరిక మేరకు సమావేశాన్ని వాయిదా వేశారు. దీంతో ఎజెండాపై చర్చ జరగకుండానే సమావేశం వాయిదా పడింది. మేనేజర్ మట్టా రాజా టి పి ఓ సృజనకుమారి, ఏ ఈ రామాంజనేయులు ఆర్ఐ పామర్తి వెంకటేశ్వరరావు శానిటరీ ఇన్స్పెక్టర్ హరి కిషోర్ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల దాతృత్వం అభినందనీయం : జడ్పీచైర్‌పర్సన్

విశాలాంధ్ర- పెద కాకాని : ప్రతిఒక్కరూ దాతృత్వం కలిగి ఉండా లని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా అన్నారు. బుధవారం మండల పరిధిలోని నంబూరు గ్రామంలో గల శ్రీ పోలయ్య వేమన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు రూ.50 లక్షలతో నిర్మించిన ప్లాటినం జూబ్లీ భవన ప్రారంభోత్సవానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. భవన ప్రారంభోత్సవ అనంతర సభలో ఆమె మాట్లాడుతూ పాఠశాల స్థాపించి 75 సంవత్స రాలు గడుస్తున్న ఇక్కడ ఉన్న ప్రతి విద్యార్థి కూడా పాఠశాలపై చూపించిన ప్రేమ ఆధార అభిమానాలు ఎనలేనివి అన్నారు. నంబూరు పూర్వ విద్యార్థులను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్క విద్యార్థి కూడా తమ తమ పాఠశాలలకు సహాయం చేయాల న్నారు. భవన నిర్మాణంలో కృషిచేసిన ప్రతిఒక్కరిని ఆమె అభి నందించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓలు జి.సత్య నారాయణమూర్తి, వి.శంకర రాజు, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు ఈమని ప్రతాపరెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ నంబూరు నాగేశ్వరరావు, కోశాధికారి డాక్టర్ కుర్ర కృష్ణ, పూర్వ విద్యార్థుల కమిటీ సభ్యులు సర్వారెడ్డి మాణిక్యాలరావు, ఆరుగల శంకర్, వి.దినేష్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండయ్య, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

శంకర్ విలాస్ ఫ్లైఓవర్ నిర్మాణం బహుళ ప్రయోజనంగానే నిర్మించాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : నవ్యాంధ్రప్రదేశ్ రాజధానిలో కీలక నగరమైన గుంటూరు నడిబొడ్డున ఉన్న శంకర్ విలాస్ ఓవర్ బ్రిడ్జ్ స్థానంలో నిర్మించబో తున్న ఫ్లై ఓవర్ రాబోయే వంద సంవత్సరాలకు ప్రజా అవసరాలను దృష్టిలో పెట్టుకొని మాత్రమే నిర్మించాలని, ప్రజలలో ఒకరిగా ఉన్న వ్యాపారస్తులుగా మాత్రమే ప్రభు త్వాన్ని కోరుతున్నామని తమకు ఎటువంటి రాజకీయ దురుద్దేశాలు అంటగట్టవద్దని ప్రజాప్రతినిధులను, అధి కారులకు విజ్ఞప్తి చేస్తున్నట్లు అరండల్‌పేట అండ్ బ్రాడీ పేట షాపు ఓనర్స్ అండ్ షాప్‌కీపర్స్ వెల్ఫేర్ అసోసి యేషన్ కార్యదర్శి, ప్రముఖ న్యాయవాది నడింపల్లి గురు దత్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక అరండల్‌పేటలోని ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో 2018లో నిర్మాణం చేస్తామని వాగ్దానం చేసిన ఐకానిక్ ఫ్లై ఓవర్ మ్యాపు..కూటమి ప్రభుత్వం ఇటీవల డీపీఆర్ ద్వారా ఆమోదించిన ప్లాన్లను ప్రదర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న ప్రజా అవసరాల దృష్ట్యా ప్రభుత్వానికి పూర్తిగా సహకరించేందుకు అప్ప ట్లోనే తాము ముందుకు వచ్చామని, 2018లో అప్పటి గుంటూరు ఎంపీ గల్లా జయదేవ్, ఆర్ అండ్ బి మంత్రి, ఇప్పటి శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ముందు చూపుతో 167 కోట్లు మంజూరు చేసి స్థానిక హిందూ కళాశాల కూడలి నుండి లాడ్జి సెంటర్ అంబే ద్కర్ విగ్రహం వరకు 1.4 కిలోమీటర్ల 120 అడుగుల వెడల్పుతో అండర్ పాస్, సింగల్ పిల్లర్‌తో మెట్రో ఐకా నిక్ ఫ్లై ఓవర్ ఏర్పాటు చేసేందుకు డీపీఆర్ కూడా సిద్ధం చేశారని చెప్పారు. ప్రస్తుత ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ గత ఏడాది అక్టోబర్‌లో ముందుగా ఆర్‌యూబి నిర్మించి ఫ్లైఓవర్ నిర్మాణానికి సంకల్పించినట్లు తెలిపారు.

వావిలాల జీవితం నేడు రాజకీయ నేతలకు
ఆదర్శప్రాయం కావాలి

విశాలాంధ్ర - గుంటూరు వైద్యం : పద్మభూషణ్ అవార్డు గ్రహీత, స్వాతంత్ర్య సమరయోధులు వావిలాల గోపాలకృష్ణయ్య జీవితం నేటి రాజకీయ నాయకులకు ఆదర్శం కావాలని, వారి నిడారంబరత, నిజాయితీ, త్యాగ నిరతని నేటి రాజకీయ నేతలు అలవర్చుకుని ప్రజాస్వా మ్యాన్ని కాపాడాలని మాజీమంత్రి డొక్కా మాణిక్యవర ప్రసాద్ అన్నారు. రామన్నపేటలో ఉన్న జనచైతన్య వేదిక కార్యాలయంలో వావిలాల 22వ వర్ధంతిని పురస్కరించుకుని 'శాసనసభ్యులు నాడు-నేడు' అనే అంశంపై చర్చా గోష్టి కార్యక్రమం జనచై తన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్య క్షతన జరిగింది. ఈ సందర్భంగా డొక్కా మాట్లాడుతూ వావిలాల గోపాలకృష్ణయ్య ఆంధ్ర గాంధీగా తెలుగు ప్రజలు గుర్తు చేసుకుంటున్నారన్నారు. నెహ్రూ, గాంధీల ఉదార భావజాలాన్ని సోషలిస్ట్, లౌకిక దృక్ప థాన్ని అన్ని రాజకీయ పార్టీలు ముందుకు తీసుకు వెళ్లాలన్నారు. వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ వావిలాల గోపాల కృష్ణయ్య తన 13వ యేటనే స్వా తంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారని పేర్కొన్నారు. సమా జ పురోగ మనం కోసం కృషి చేశారని కొనియాడారు. మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడతూ వావి లాల సంస్థను పునర్జీవనం చేసి బహుముఖ కార్యక్ర మాలను నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమం లో ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ డిఏఆర్ సుబ్రహ్మ ణ్యం, ప్రముఖ విద్యావేత్త కన్నా మాస్టర్, ధనుంజయ రెడ్డి, కొరివి వినయ్ కుమార్, డాక్టర్ డిన్.దీక్షితులు, కొండా శివరామిరెడ్డి, నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

అమరావతి సభ ఏర్పాట్లు యడ్లపాడులో అధికారుల పరిశీలన

విశాలాంధ్ర-యడ్ల పాడు : మే 2వతేదీన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అమరావతి రాక నేపథ్యంలో హాజరుకా నున్న ప్రజలకు రోడ్డు మార్గంలో నీరు,ఆహారం, నీడ ,తదితర ఏర్పాట్లను యడ్ల పాడు పరిసరాలలో ఏర్పాటుకు జిల్లాశాఖల అధికారులు బుధవారం యడ్ల పాడు సందర్శించారు. జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు నేతృత్వంలో జిల్లాస్థాయి అధికారులు ఏర్పాట్లను పర్య వేక్షించారు. వినుకొండ, నరసరావుపేట, చిలకలూరిపేట నుంచి వచ్చే ప్రజల కోసం 369 బస్సు లను ఏర్పాటు చేసినట్టు అధికారులు తెలిపారు. మం డలంలోని మూడు ప్రాంతాలను పరి శీలించి హైవే వంతెన పక్కన వున్న స్థలం అను కూలంగా ఉండడంతో అక్కడే ఏర్పాట్లు ఖరారు చేశారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట డీఎస్పీ నాగేశ్వరరావు, డీఆర్ఓ మురళి, మార్కెటింగ్ ఏడి సూర్య ప్రకాశ్‌రావు, తహసీల్దార్లు, ఏవీ రమణ, యడ్లపాడు డీటీ అనురాధ, ఎంపీడీవో హేమలతా దేవి, స్వరూపారాణి, ఈవోపీఆర్‌డీ షేక్ జాకీర్‌హుస్సేన్, అర్బన్‌సీఐ టి రమేష్, యడ్లపాడు, రూరల్ ఎస్ఐలు టి శివరామకృష్ణ, అనిల్‌కుమార్, వీఆర్వో కేఏ చారి, టీడీపీ అధికారులు పాల్గొన్నారు.

వేసవి విజ్ఞాన శిబిరానికి మూడో రోజు విశేష స్పందన

విశాలాంధ్ర- గుంటూరు వైద్యం : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని మహి ళా బాలల గ్రంథా లయం బృందావన్ గార్డెన్స్ గుంటూరు నందు మూడో రోజు వేసవి విజ్ఞాన శిబిరం బుధవారం ఘనంగా ప్రారంబించినట్లు గ్రంథాలయ అధికా రులు బి.శకుంతల, పి.సత్య శిరీష్‌లు పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. కథలు చదవడం, చెప్పడం, డ్రాయింగ్, యెగా, తెలుగు పద్యాలు విద్యార్థినీ విద్యార్థులచే చెప్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఉన్నత విద్య, సమున్నత వ్యక్తిత్వంతోనే ఉజ్వల భవిష్యత్

విశాలాంధ్ర-మంగళగిరి : విద్యార్థులకు ఉన్నత విద్య, సము న్నత వ్యక్తిత్వంతోనే ఉజ్వల భవిష్యత్తు సాకారమవుతుందని ఐసీపీఆర్, మినిస్ట్రీ ఆఫ్ ఎక్స్టర్నల్ అఫైర్స్, గవర్న మెంట్ ఆఫ్ ఇండియా డిప్యూటీ డైరెక్టర్ జనరల్ అంజు రంజన్ విద్యార్థులకు తెలియజేశారు. బుధ వారం వర్సిటీలో నిర్వహించిన కెరియర్ డెవలప్‌మెంట్ స్ట్రాటజీస్ ఫర్ సక్సెస్ అనే అవగాహనా సదస్సులో ఆమె కీలకోపన్యాసకురాలిగా పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ విద్యా ర్థులు ఉన్నత విద్య తరువాత అయోమయ స్థితిలో పడొద్దని, విద్యార్థులు నిర్దిష్టమైన లక్ష్యాలను పెట్టుకుని ఆ దిశగా తమ విద్యాభ్యాసం కొన సాగించాలని, తమ లక్ష్యాలను సాధించడం లో పుస్తక పఠనం అల వాటు చేసుకోవాలని, ఎక్కువ సమయం పరి శోధనాత్మక విద్యకు కేటా యించాలన్నారు. వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య జి. సింహాచలం విద్యా ర్థుల కు అవగాహన సదస్సు గురించి దిశా నిర్దేశం చేశారు.

ది తెనాలి పోస్టల్ ఎంప్లాయిస్ & జి.డి.యస్.మ్యూచివల్లి ఎయిడెడ్ త్రిఫ్టు & క్రెడిట్ కో-ఆపరేటివ్ సొసైటి లి.నెం.1700, తెనాలి.

ఇద్దరు పాలకవర్గ సభ్యులకు ఎన్నికలు జరుపుటకు ప్రకటన

పైన తెలిపిన సొసైటిలోని పాలకవర్గ సభ్యులైన శ్రీ వి.శ్రీరామమూర్తి, వై.విజయకుమారి గార్ల పదవీకాలము ది.18-05-2025తో ముగియనున్నందున ఖాళీ ఏర్పడుచున్న రెండు పాలకవర్గ సభ్యుల పదవులకు ది.19-05-2025 నుండి ది.18-05-2030 వరకు గల పదవీకాలానికి రహస్య ఓటింగు ద్వారా ఎన్నికలు నిర్వహించవలసివున్నది. ఓటింగు అర్హత కలిగిన సభ్యులు ఎన్నికలలో పాల్గొనవచ్చును. ఇతర వివరములకు ఎన్నికల అధికారిని గాని, సొసైటి కార్యాలయములో గాని సంప్రదించవలెను.

1.	ఎన్నికల ప్రకటన	: 01-05-2025, గురువారము
2.	ఓటర్ల జాబితా ప్రకటన	: 03-05-2025, శనివారము
3.	నామినేషన్ పత్రము స్వీకరించు	: డోర్ నెం.14-4-46, సొసైటి కార్యాలయమును మారీసుపేట, తెనాలి-2
	స్థలం, తేదీ, సమయము	: 09-05-2025, శుక్రవారము, ఉదయము 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు
4.	నామినేషన్ల పరిశీలన తేది, స్థలం	: 10-05-2025, శనివారము, ఉదయం 11 గంటలకు
	సమయం	: సొసైటి కార్యాలయం, మారీసుపేట, తెనాలి-2
5.	నామినేషను పత్రముల ఉపసంహరణ	: 11-05-2025 ఆదివారము, సంస్థ కార్యాలయము నందు ఉదయం 10 గంటల నుండి 5 గంటల వరకు
6.	ఎన్నిక జరుగు తేది, సమయం	: 18-05-2025, ఆదివారము, ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు
7.	ఫలితములు ప్రకటన తేది	: 18-05-2025, ఆదివారము, లెక్కింపు పూర్తి అయిన వెంటనే ఎన్నికల ఫలితములు ప్రకటించబడును.

నామినేషన్ పత్రముల ఉపసంహరణ అనంతరం నిర్ణయింపబడిన స్థానములకన్నా ఎక్కువ మంది అభ్యర్థులు పోటీలో ఉన్న యెడల అభ్యర్థుల తుది జాబితా ప్రకటింపబడి సంస్థ కార్యాలయము నందు ఆయా అభ్యర్థులకు ఎన్నికల చిహ్నములు కేటాయించబడును.

గమనిక : అర్హత కలిగిన ఓటర్ల జాబితా సంస్థ కార్యాలయపు నోటీసు బోర్డులో ఉంచడమైనది.

తెనాలి,
తేది : 01-05-2025

కె.కృష్ణయ్య, ఎన్నికల అధికారి,
ది తెనాలి పోస్టల్ ఎంప్లాయిస్ & జి.డి.యస్. మ్యూచువల్లి ఎయిడెడ్ త్రిఫ్టు & క్రెడిట్ కో-ఆపరేటివ్ సొసైటి ఎ లి.నెం.1700, తెనాలి.

దీని కాపీని : ఆఫీసు బోర్డునకు మరియు ప్రతి సభ్యునకు పంపడమైనది.

ఏపీ ఎన్‌జీజీఓ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన నిరంజన్

విశాలాంధ్ర - గుంటూరు వైద్యం : రాష్ట్ర వ్యాప్తంగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం నిమి త్తం ఆంధ్రప్రదేశ్ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవై డర్స్/ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ అసోసి యేషన్ రాష్ట్ర అధ్యక్షులు నిరంజన్ తన సహ చర నాయకులతో ఏపీ ఎన్‌జీజీఓ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు శివారెడ్డిని బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నిరంజన్ మాట్లాడుతూ రాష్ట్రంలోని సీహెచ్‌ఓలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం దిశగా విడతల వారీగా నిరసనలు చేపట్టడం జరిగిందన్నారు. ఇందుకు మీ మద్దతు కావాలని శివారెడ్డిని కోరారు. స్పందించిన శివారెడ్డి సీహెచ్‌ఓలకు ఉద్యోగ భద్రత, 23శాతం హైక్, ఎఫ్‌ఆర్ఎస్ నుంచి మినహాయింపు ఇతర సమస్యలపై తమ సంపూర్ణ మద్దతును తెలియజేశారు. శివారెడ్డిని కలిసిన వారిలో ఏపీ ఎంసీఏ సెక్రటరీ సందీప్ కుమార్, కో-ఆర్డినేటర్ వినోద్, కృష్ణ జిల్లా సెక్రటరీ ఝాన్సి, ఎన్టీఆర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వర్షిణీ తదితర నాయకులు ఉన్నారు.

మహారాజశ్రీ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) పిడుగురాళ్ళ వారి కోర్టులో

O.S. No. 259 / 2023

బిట్వీన్ :
బొడ్డు శ్రీనివాసులు రెడ్డి ... వాది
Vs
షేక్ ఖాసిం వలి,S/o.మీరావలి
సాకిన్:బ్రహ్మణపల్లి, పిడుగురాళ్ల(మం), పల్నాడు జిల్లా. ...ప్రతివాది

పై నంబర్‌లో వాది తన బాకీ రాబట్టుకోవడం కోసం ప్రతివాదిపై దావా చేయగా ప్రతివాదికి సమన్లు నిమిత్తం ది.13-05-2025కి వాయిదా వేసియు న్నారు. కావున సదరు తేదీన ప్రతివాది పై కోర్టులో ఉ॥గం॥10-30ని॥ల నుండి హాజరులో వుండి తన ఆక్షేపణలను స్వయంగా లేదా తన అడ్వకేట్ గారి ద్వారా తెలుపుకొనవలెను. లేనియెడల ప్రతివాది పరోక్షమందు తీర్మానించబడును.
(శ్రీకోర్టు వారి ఉత్తర్వులతో)
వాయిదా తేది: 13-05-2025

యతిరాజు వెంకటేశ్వర్లు, అడ్వకేట్
గురజాల-522 415. సెల్ నెం: 7981373694.

కాలువ మరమ్మతు పనులు ప్రారంభించాలి

విశాలాంధ్ర - వినుకొండ : పట్టణ సమీపంలోని బ్రాహ్మణపల్లి విఠం రాజు పల్లి మధ్యలో ఉన్న మైనర్ ఇరిగేషన్ కాలువ మరమ్మత్తు పనులు వెం టనే మొదలు పెట్టేలా చర్యలు తీసుకోవాలని తాహసిల్దార్ సురేష్ నాయక్‌కు మెమోరాండం అందజేశారు. వినుకొండ పట్టణ సమీపలోని బ్రాహ్మణపల్లి రోడ్డు నుండి నరసరావుపేట రోడ్డు (తార రోడ్డు) వరకు ఒక కిలో మీటర్ కు పైగా కాలువ రెండువైపులా కంప చెట్లు పెరిగి, రహదారి లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. సుదీర్ఘకాలం నుండి కాలవ మరమ్మత్తులకు నోచుకోకపోవడం వలన రైతులు ఇబ్బంది పడుతున్నారని బుధవారం తహశీల్దార్‌కు అర్జీ ఇచ్చారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ. తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వై. వెంకటేశ్వరరావు, రైతులు పగడాల చినకోటిరెడ్డి, కంఠ రంగారావు, యాదల శంకర్రావు, నిసంకి వెంకటేశ్వర్లు, గాయం చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ జాస్తి వీరాంజనేయులుకు 'దేశ్‌రత్న' పురస్కారం

విశాలాంధ్ర - గుంటూరు వైద్యం : అఖిల భారత పంచా యతీ పరిషత్ (న్యూఢిల్లీ)జాతీయ ఉపాధ్యక్షులు, అమరావతి అభి వృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ జాస్తి వీరాంజనేయులు ప్రతిష్టాత్మకమైన 'దేశ్‌రత్న' పురస్కారాన్ని అందుకున్నారు. ఢిల్లీలోని మండి హౌస్ వద్ద కామాని ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో ఉత్తరప్రదేశ్ కార్మికశాఖ మంత్రి రఘు రాజ్ సింగ్ చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు. గత కొన్నేళ్లుగా జాస్తి వీరాంజనేయులు చేస్తున్న సామాజిక సేవను గుర్తించి జమ్మూ కాశ్మీర్ టూరిజం శాఖ, ఢిల్లీలోని భారత్ యువ సంక్షేమ అసోసియేషన్ సంయుక్తంగా ఈ అవార్డును అందజేశారు. యూపీ ప్రభుత్వ కార్మిక శాఖ మంత్రి రఘురాజ్ సింగ్, జమ్మూ కాశ్మీర్ పర్యాటక శాఖ కార్యదర్శి కమిషనర్ యశ ముద్దుగల్, బాలీవుడ్ నటులు సురేంద్ర పాల్‌సింగ్, ముస్తాక్ ఖాన్, బీజేపీ మాజీ జాతీయ ఉపాధ్యక్షులు శ్యామ్ జాజు, మోహిత్ నారాయణ, సుమిత్ చేతల మీదుగా జాస్తిని సన్మానించి మెడల్ షీల్డ్‌ను బహూకరించారు. గతంలో 2017, 2025లో కూడా ఉగాది పురస్కారం, రాష్ట్ర ప్రభుత్వ శ్రమశక్తి అవార్డు సీఎం చంద్రబాబు నుంచి అందుకున్నారు.

పులివర్తి శ్రీనివాస్‌కు మేయర్ అభినందనలు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఏక మొత్తంలో పన్ను చెల్లింపులు, పాత బకాయిలను చెల్లించి 50 శాతం వడ్డీ రాయితీని వినియోగించుకున్న న్యాయవాది పులివర్తి శ్రీనివాస్‌ను నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర అభినందించారు. పులివర్తి శ్రీనివాస్ తన వ్యక్తిగత ఆస్తులకు సంబంధించిన 10 అసెస్మెంట్లకు రూ.1.50 లక్షలు, పాత బకాయిలు చెల్లించి, సదరు రసీదులను బుధవారం మేయర్‌కు ఆయన ఛాంబర్‌లో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన గత ఆర్థిక సంవత్సరం బకాయిలను చెల్లించి 50శాతం వడ్డీ రాయితీని పొందారన్నారు. ఈ సందర్భంగా నేడు ఆయన చెల్లించిన బకాయిలకు మొత్తం రూ.20 వేలు మేర రాయితీ పొందారని చెప్పారు.

క్రికెట్ లీగ్ బ్రోచర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - తెనాలి : కేవీఆర్ అండ్ కేబీఎస్ క్రికెట్ లీగ్ మే 15వ తేది నుంచి 25వ తేదీ వరకు తెనాలి ఎన్వీఆర్ ఇంజనీరింగ్ కళాశాల గ్రౌండ్‌లో యువత ఆధ్వర్యంలో గత పది సంవత్సరాల నుంచి క్రికెట్ టోర్నమెంట్ జరుగుతుందని మాజీ మంత్రి, ఉమ్మడి గుంటూరు-కృష్ణా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఆయన చేతుల మీదగా బుధవారం టీడీపీ కార్యాలయంలో క్రికెట్ లీగ్ బ్రోచర్స్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీటీ నాయుడు, బాబు, మహ్మద్ ఖుద్దూస్, పసుపు లేటి త్రిమూర్తి, కృష్ణ బలిజ సంఘం అధ్యక్షులు కావేటి వేణుగోపాల్, 17వ వార్డు కౌన్సిలర్ అన్నం పిన్నరావు, పట్టేం హరిబాబు, కోలా రాంమూర్తి, బత్తుల నరసింహారావు, నక్కా ప్రభాకర్, కావేటి గోపీనాథ్, చెన్నంశెట్టి సాయి ప్రదీప్, మద్దినేని కిరణ్ బాబు, గణేష్, పాశం సాయిబాబు, కావేటి యశ్వంత్, కొరివి సతీష్ కుమార్, కుప్పం సాయి పాల్గొన్నారు.

సేద్యం ఎడ్ల పోటీల విజేత బాపట్ల జిల్లా

రెండు రాష్ట్రాల నుంచి వచ్చిన ఎడ్లు

విశాలాంధ్ర - దాచేపల్లి : పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం దాచేపల్లి లోని శ్రీవీర్ల అం కమ్మ తల్లి దేవస్థానం కొలుపుల తిరునాళ్ళలో భాగం గా జరుగుతున్న రాష్ట్ర స్థాయి ఎడ్ల బల ప్రదర్శనతో పాటు బండ లాగుడు పోటీల్లో మంగళవారం రాత్రి జరిగిన సేద్యం విభాగం ఎడ్ల పోటీల్లో ఏపీ, తెలం గాణ రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన ఆరు జతల ఎడ్లు పాల్గొ న్నాయి. వాటి విజేతలకు బుధవారం దాతల చేతుల మీదుగా నగదు బహుమతులు అంద జేశారు. న్యాయ నిర్ణేతలు గూడా శ్రీనివాసరావు, మా ఘం నరేష్ తెలిపిన వివరాల ప్రకారం బాపట్ల జిల్లా చుండూరు మండలం వేటపాలెంనకు చెందిన ఆర్కే బుల్స్ అత్తోట శిరీష చౌదరి, అత్తోట శివకృష్ణ చౌదరి ఎడ్లు ప్రధమ స్థానం లో నిలిచాయి. గుంటూరు జిల్లా పత్తిపాడు మం డలం పెదగొట్టిపాడు లోని జీఎల్ఆర్ బుల్స్ గరిక పాటి లక్ష్మయ్య చౌదరి ఎడ్లకు ద్వితీయం, పల్నాడు జిల్లా క్రోసూరు మండలం ఉయ్యందన లోని సంపటం వీం`బ్రహ్మంనాయుడు ఎడ్లకు తృతీయం, తెలంగాణ రాష్ట్రం సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్, కోదాడకు చెందిన జక్కుల సహస్ర యాదవ్, షేక్ హుస్సేన్ ఎడ్ల కు (కంబైం డ్) నాలుగో స్థానం, కృష్ణా జిల్లా తోట్ల వల్లూరు మండలం చిన్న పులి పాకలోని ఆర్వీఎస్ బుల్స్, పల్నాడు జిల్లా మాచవరం మండలం కొత్త పాలెంనకు చెందిన యామిని మోహన్ ఎడ్లకు (కం బైండ్) ఐదో స్థానం, ప్రకాశం జిల్లా పుల్లల చెరువు మండలం మర్రి వేములలోని సిద్ది మల్లేశ్వరి ఎడ్లకు ఆరో స్థానం వరించింది. నగదు బహుమ తులు ఇచ్చిన దాతల్లో వరుసగా.. మునగా నిమ్మ య్య, జక్కిశెట్టి రామారావు రూ 40 వేలు, అని శెట్టి శ్రీనివాసరావు, అనిశెట్టి రమేష్, అనిశెట్టి సురేష్ రూ 30 వేలు, అని శెట్టి శ్రీనివాసరావు (కంప్యూటర్), ద్రోణాదుల అంకా రావు రూ 20 వేలు, దాసరి శ్రీని వాసరావు, జీఎన్వీ మల్లికార్జునరావు రూ 15 వేలు, మంచాల వెంకటే శ్వర్లు రూ 10 వేలు, గుంటూరు జనని సీడ్స్ రూ 5 వేల చొప్పున ఇచ్చారు. మునగా పెద ఆదినారా యణ, చినఆదినారా యణ షీల్డులను బహుకరించారు.

మేయర్‌ను కలిసిన నగర వాటర్ హాకర్స్ సంఘ నాయకులు

విశాలాంధ్ర- గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగరపాలక సంస్థకు ఎన్నికైన నూతన మేయర్ కోవెలమూడి రవీంద్రను గుంటూరు నగర వాటర్ హాకర్స్ సంఘం(ఏఐటీయూసీ) నాయకులు బుధవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మేయర్ ను కలిసిన వారిలో సంఘం గౌరవాధ్యక్షులు కోట మాల్యాద్రి, కార్యదర్శి సురేష్, అధ్యక్షులు రవీంద్ర, వెంకటరత్నం, శీను, వెంకటేశ్వర్లు, లక్ష్మి, రెడ్డి, సాంబ శివరావు, జిలాని, బలరాం, తిరుమల, సద్గుణరావు ఉన్నారు.

దస్తావేజులు పోయినవి

షేక్ రియాజ్ తండ్రి మౌలాబుడే, పురుషోత్తమపట్నం, చిలకలూరిపేట మండలం మరియు గ్రామం చిలకలూరిపేట సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో రిజిస్టర్ కాబడిన దస్తావేజులు **1571/2009, 540/2008, 6903/2015** చిలకలూరిపేట ఎన్ ఆర్‌టీ సెంటర్‌లో విజయలక్ష్మి జిరాక్స్ వద్ద నుండి వస్తుండగా మార్గమధ్యలో పోయినవి. దొరికిన వారు తెలియజేయగలరు. సెల్: **9441213003**

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) మాచర్ల వారి కోర్టులో

OS: 485/2023.

బిట్వీన్ :
కారుమంచి మల్లయ్య .... వాది
వర్సెస్
1) కారుమంచి సుబ్బాయమ్మ మరియు
3 ఇతరులు ...... ప్రతివాది
To,

D2 : కారుమంచి రాఘవ, తండ్రి లేటు వెంకటేశ్వర్లు, 45 సంవత్సరములు, వ్యాపారం, హిందూ.
D3 : కారుమంచి నరసింహారావు, తండ్రి లేటు వెంకటేశ్వర్లు, 41 సంవత్సరం, ఉద్యోగి, హిందూ.
D2, D3, R/o : సాయిదత్త అపార్ట్‌మెంట్ వెనుక, బ్రహ్మనాయుడు చెరువు రోడ్డు, ఆర్.కె.సి కాలనీ, 7వ వార్డు, మాచర్ల టౌన్ మరియు మండలం, పల్నాడు జిల్లా.

పై నెంబరు ప్రామిసరీ నోటు దావాలో శ్రీ కోర్టు వారు మీకు ఎన్ని మార్లు సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున వాయిదాను ది.14-5-2025న మీయొక్క హాజరు నిమిత్తం వేసినారు. కావున మీరు పై తేదీన సైకోర్టులో **ఉదయం 10:30 గంటలకు** స్వయంగా గాని, వకీలు ద్వారా గాని, హాజరు అయ్యి మీకు గల ఆక్షేపణలను తెలియజేసు కొనవలసింది. లేనియెడల దావా మీ పరోక్షంగా తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియపరచడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది. **14-5-2025**

జే.నాగేశ్వరరావు, బికాం, బిఎల్,
వాది తరపు న్యాయవాది
రామాటాకీసు దగ్గర మాచర్ల

కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్,
కొసమట్టం సిటీ సెంటర్, ఫ్లోర్ నెం. 4 అండ్ 5,
టి.వి. రోడ్డు, కొట్టయమ్, కేరళ-686001

బంగారు ఆభరణముల వేలం ప్రకటన

కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్.,

ఇందుమూలముగా మీకు తెలియజేయడమేమనగా ఇక్కడ కొసమట్టం ఫైనాన్స్‌లో బంగారం మీద ఋణం, వడ్డీ కట్టక గడువు సమయం మించిపోయిన బంగారము క్రింద తెలుపబడిన జి.యల్.నెంబర్ల ప్రకారం బహిరంగంగా వేలం వేయుచున్నాము. ఈ వివరములు ముందే మేము మీకు రిజిష్టరు లెటర్స్ ద్వారా తెలిపియున్నాము. ఇదే వివరాలు ఏదైనా బ్రాంచిలో వేలము వేయుచున్నామో అదే బ్రాంచిలో జి.యల్.నెంబర్ల ప్రకారం నోటీసు బోర్డులో పెట్టడం జరిగింది.

బంగారం వేలం వేయు స్థలం : వేలం వేయు బంగారం వివరములు :

గుంటూరు పరిధి : కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం. 21-3-53, రాజాబిల్డింగ్, మొదటి అంతస్తు, ఎస్‌కెపి వీధి, గుంటూరు-522 003, గుంటూరు జిల్లా. ఎ.పి.
ఫోన్ : 0863-2356700. తేది : 17-05-2025 సమయం : మధ్యాహ్నం 2.00 గంటలకు.

చెరుకుపల్లి :14502 15472 15505 17748 17922 18141 18270 19338 19429 19499 19525 19529 19545 19569 19699 19750 19753 19769 20079 20109 20254 20325 20346. **చిలకలూరిపేట** : 12500 12505 13466 14211 14220 14240 14260 14266 14305 14321 14323 14324 14325 14327 14341 14361 14372 14385 14396 14433 14514 14516 14547 14622 14623 14639 14668 14669 14692 14711 14775 14777 14779 14788 14816 14826 14868 14877 14911 14925 14940 14949 14968 15981 15987 16005 16081 16153 16180 16203 16206 16217 16229 16232 16240 16248 16249 16280 16288 16299 16339 16353 16354 16359 16380 16391 16399 16403 16414 16419 16442 16448 16449 16463 16474 16478 16493 16502 16510 16515 16580 16583 16585 16621 16646 16666 16684 16695 16697 16757 16771 16783 16801 16802 16881 16939 16957 16995 16996 17005 17039. **గుంటూరు** : 21163 21168 21246 21247 21254 21301 21364 21376 21458 21461 21522 21546 21609 21613 21630 21761 21797 21873 21882 22480 22513 22801 22802 22918 23036 23046 23107 23137 23179 23180 23192 23204 23208 23237 23254 23257 23267 23282 23310 23351 23353 23357 23367 23407 23408 23484 23504 23506 23508 23509 23510 23562 23574 23626 23632 23646 23711 23744 23804 23822 23824 23850 23876 23954 23964 24011.. **పిడుగురాళ్ళ** : 12774 12835 12843 12868 12991 13110 13179 13334 13348 13367 13399 14315 14373 14414 14475 14703 14704 14715 14799 14800 14875 14993 15132 15150.. **రేపల్లె** : 12714 12722 12827 12912 12986 13127 13177 13181 13347 13449 13451 14187 14228 14235 14244 14250 14253 14288 14314 14319 14328 14338 14345 14349 14356 14371 14386 14390 14399 14402 14414 14424 14426 14432 14442 14479 14493 14497 14498 14500 14505 14518 14522 14535 14536 14540 14542 14547 14555 14570 14596 14609 14654 14676 14677 14684 14685 14688 14692 14694 14695 14700 14701 14702 14712 14713 14714 14716 14717 14718 14719 14724 14732 14743 14755 14765 14810 14817 14834 14835 14847 14864 14866 14896 14911 14918 14921 14965 14980 15001 15025 15030 15036 15038 15041. **సత్తెనపల్లి** : 9904 9918 9938 9960 9967 9994 10001 10004 10025 10049 10093 10139 10168 10186 10276 10867 10930 10957 10958 10989 11062 11091 11096 11097 11098 11102 11104 11128 11132 11147 11169 11235 11271 11274 11279 11280 11285. **తెనాలి** : 10227 10962 11064 11065 11365 11367 11378 11391 11404 11415 11416 11492 11571 11617 11654 11968 12224 12231 12259 12309 12378 12414 12433 12506 12521 12522 12523.. **వినుకొండ** : 16121 16478 17145 17168 17175 17185 17197 17207 17243 17253 17289 17290 17299 17300 17303 17325 17326 17333 17335 17336 17341 17351 17358 17370 17388 17396 17402 17425 17504 17510 17547 17551 17608 17621 17625 17627 17643 17648 17656 17746 17747 17775 17792 17836 17848 17867 17869 17872 17879 17880 17881 17944 17946 17950 17956 17963 17979 18009 18016 18017 18023 18046 18069 18070 18071 18084 18086 18104 18131 18148 18154 18171 18187 18188 18256 19572 19578 19580 19584 19594 19604 19605 19606 19614 19625 19659 19668 19686 19703 19710 19731 19737 19764 19773 19782 19803 19804 19810 19835 19841 19858 19880 19883 19885 19902 19903 19941 19950 19965 19967 19971 19977 20014 20017 20035 20059 20123 20125 20138 20139 20145 20146 20147 20160 20161 20163 20168 20173 20175 20184 20211 20212 20215 20237 20240 20255 20257 20285 20302 20323 20340 20378 20380 20381 20386 20387 20398 20399 20400 20403 20411 20412 20424 20434 20495 20497 20504 20544 20548 20549 20593 20617 20645 20650 20675 20687 20738 20743 20745 20758 20840 20841 20842 20884 20901 20924 20930 20966 20969 20979 20981 21017 21022 21044 21065 21069 21096 21112 21131 21137.

నోట్: 1) వేలంలో పాల్గొనదలచినారు రూ. 1,00,000/- కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్ పేరుపైన ఆర్‌టిజిఎస్ లేదా డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా ఉ. 11. గం. లోపు డబ్బు డిపాజిట్ చేయాలి. వేలం తరువాత ఎవరు డిపాజిట్ చేస్తారో వారికి డబ్బు వెనక్కి ఇవ్వబడును. (2) వేలానికి వచ్చినవారు గుర్తింపు కార్డు, లేదా రెసిడెన్స్ ప్రూఫ్ కచ్చితంగా తీసుకుని రావాలి. లిస్ట్‌లో వున్న మొత్తం బంగారం చెప్పినరోజు వేలం వెయ్యకపోతే మరుసటి రోజు ఆఫీసు పనిచేయు వేళల్లో బంగారు వేలం వేయడానికి, వేలం సమయాన్ని ఎటువంటి నోటీసు ఇవ్వకుండా మార్చడానికి మా కంపెనీకి పూర్తి అధికారం ఉంది. వేలంలో బంగారం తీసుకున్న వారు 5 శాతం అదేరోజు కట్టాలి. ఒక వారం రోజులలో మిగతా నగదు కట్టి బంగారం తీసుకుని వెళ్ళాలి. తేదీ, స్థలం మార్చుటకు కంపెని వారికి సర్వహక్కులు కలవు. పూర్తి వివరాల కోసం **16-05-2025**వ తేదీ లోపు సంప్రదించగలరు. ఫోన్ : **0866-2435456.**

తేది: **01-05-2025** విజయవాడ. ఆథరైజ్డ్ ఆఫీసర్, కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్.

రోటరీ సంస్థల ఆధ్వర్యంలో వీల్‌చైర్స్ పంపిణీ

విశాలాంధ్ర-చిల కలూరిపేట : రోటరీ క్లబ్ పండరీపురం, ఇన్నర్ వీల్ క్లబ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో వీల్ చైర్స్ పంపిణీ కార్యక్రమం రోటరీ కమ్యూనిటీహాల్‌లో బుధవారం నిర్వహించారు. రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ హైదరాబాద్ షార్ ప్రాజెక్టు క్రింద పిడుగురాళ్ల రోటరీ క్లబ్ వారి సౌజన్యంతో 8 మంది విభిన్న ప్రతిభావంతులకు 80 వేల రూపాయల విలువ చేసే ఎనిమిది వీల్ చైర్స్ ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ కొమ్మినేని వీర శంకర్ రావు , రోటరీ జిల్లా గవర్నర్ కాట్రగడ్డ శరత్ చౌదరి, సర్వీస్ ప్రాజెక్టు చైర్మన్ కేఎస్ఆర్ ప్రసాద్, రోటరీ క్లబ్ జూబ్లీహిల్స్ అధ్యక్షులు బాల కోటిరెడ్డి, ప్రాజెక్టు కోఆర్డినేటర్ డాక్టర్ విష్ణు బాబు, రోటరీ క్లబ్ పిడుగురాళ్ల అధ్యక్షుడు అశోక్ బాబు, ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షులు గట్టు సరోజిని, రోటరీ క్లబ్ చిలకలూరిపేట, రోటరీ క్లబ్ పండరీపురం అధ్యక్ష కార్యదర్శులు ఆళ్ల వేమన రెడ్డి, వారణాసి శరత్ కుమార్ శాస్త్రి, ఉప్పుటూరి ప్రసాద్, కొల్లా సుబ్బారావు, సభ్యులు పాల్గొన్నారు.

గొప్ప సంఘ సంస్కర్త బసవేశ్వరుడు

విశాలాంధ్ర-దుర్గి: పూర్వ కాలంలో కుల రహిత సమాజాన్ని నిర్మించాలని, వితంతు పునర్వివాలు జరుపుటకు, బాల్య వివాహాలు నివారణకు బసవేశ్వరుడు చేసిన సంఘ సంస్కరణలు ఎనలేనివి అని తహశీల్దార్ ఐ ఫణీంద్ర కుమార్ ఆయన కృషిని కొనియాడారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు స్థానిక కార్యాలయంలో బుధవారం బసవేశ్వరుడు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి స్మరించుకున్నారు. ఈకార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, విఆర్వోలు పాల్గొన్నారు

ప్రధాని పర్యటనను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-దుర్గి: మే 2న భారత ప్రధాని నరేంద్ర మోడీ అమ రావతి పర్యటనను విజయవంతం చేయాలని ఎంపిపి యేచూరి సునీత సాయి శంకర్, తహశీల్దార్ ఫణీంద్ర కుమార్ పిలుపునిచ్చారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అధికారులతో బుధవారం నిర్వహిం చిన సమీక్ష సమావేశంలో వారు ప్రసంగించారు.దుర్గి మండలా నికి కేటాయించిన 10 బస్సులో 50 సంవత్సరాల లోపు ఉత్సహ వంతులైన 500 మంది ప్రజలను సమీకరించాలని సూచిం చారు. ఎంపీడీవో శివప్రసాద్ అధ్యక్షతన ఈ సమీక్ష సమావేశం జరిగింది. ఈకార్యక్రమంలో ఏపీఓ మల్లిఖార్జునరావు, ఈవోఫీ ఆర్డీ సత్యప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ, వెలుగు, ఉపాధి హామీ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

నగర పంచాయతీ నిధుల దుర్వినియోగం

విశాలాంధ్ర - దాచేపల్లి : నగర పంచాయతీ నిధులు దుర్వినియోగం కాకుండా చూడాలని కౌన్సిలర్ షేక్ షరీఫ్ అధికారులను కోరారు. బుధవారం చైర్ పర్సన్ కొప్పుల సుబ్బమ్మ అధ్యక్షతన నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా షరీఫ్ మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం నిధులు వెచ్చించి రోడ్లను అభివృద్ధి చేయాలని, నాగు లేరు పై చప్టా నిర్మించాలని, నారాయణపురంలోని బ్రహ్మనా యుడు ఆడిటోరియం చుట్టూ ఉన్న ఖాళీ స్థలాన్ని అద్దెకు ఇవ్వాలని సభ దృష్టికి తీసుకెళ్ళారు. పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ తాగునీరు తదితర సమస్యలను ప్రస్తా వించారు. వాటి ని పరిష్కరిస్తామని కమిషనరు అప్పారారు భరోసా ఇచ్చారు.

పర్యాటకంలోనూ స్వయం సహాయక సభ్యులు

- ఈ ఆర్థిక సంవత్సరంలో 4 వేల మందికి ఉపాధి
- మెప్మా మిషన్ డైరెక్టర్ తేజ్ భరత్ వెల్లడి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : స్వయం సహాయక సంఘ సభ్యులు, వారి కుటుంబ సభ్యులు పలు రకాల జీవనోపాధులు ద్వారా పర్యాటక రంగంలో ఉపాధి కల్పనకు చర్యలు చేపట్టనున్నట్లు మెప్మా మిషన్ డైరెక్టర్ ఎన్.తేజ్ భరత్ తెలిపారు. స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల ప్రదర్శ నలు, అమ్మకాలు, తదితర కార్యకలాపాల నిర్వహణకు స్వయం సహాయక సభ్యు లకు శిక్షణ ఇవ్వనున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా తేజ్ భరత్ మాట్లాడుతూ రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను తెలియజేశారు. స్వయం సహాయక సంఘ సభ్యులకు బ్యాంక్ ఋణాలు ఇప్పించడంతో పాటు ఆసక్తి ఉన్న వారికి పర్యాటక రంగంలో ఉపాధి కోసం శిక్షణ ఇచ్చి హ్యాండ్ హెూల్డింగ్ సపోర్ట్ అందజేస్తారని అన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో పర్యాటక రంగంలో సుమారు 4 వేల మంది సంఘ సభ్యులకు ఉపాధి కల్పించా లని ఆశిస్తున్నట్లు తెలియజేశారు. ఈ సమావేశంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పర్యాటక రంగం నుంచి లజ్వతి నాయుడు, రాజ్యలక్ష్మి, పద్మారాణి మెప్మా ఏఎండీ ఎన్.వెంకటేశ్వరరావు, ఎస్ఎంసీ టి.రవికుమార్, అమరావతి టూరిజం సర్క్యూట్ పరిధిలోని పెడన, మచిలీ పట్నం, విజయవాడ, కొండపల్లి, మంగళగిరిసీఎంఎంలు, టీఈలు, టీఎల్ఎఫ్ పదాధికారులు, స్వయం సహాయక సభ్యులు పాల్గొన్నారు.

పోలీసు ఉద్యోగం ఎన్నో సవాళ్లతో కూడుకున్నది : ఎస్పీ

విశాలాంధ్ర-నరసరావుపేట: పోలీసు శాఖలో చేరి గత 32 సంవత్సరాల కాలం పాటు విశేష సేవలు అందించి పదవీ విరమణ పొందిన స్పెషల్ బ్రాంచ్‌లో రైటర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎఎస్సై ఆంజనేయులును బుధవారం జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావును శాలువా, పుష్పగుచ్ఛాలతో సత్కరించి ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు ఉద్యోగం ఎన్నో సవాళ్లతో కూడు కున్నదని, విధి నిర్వ హణలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ 32 సంలు పోలీసు శాఖలో క్రమశిక్షణతో సమర్థవంతంగా పని చేసి తమ సేవలు అందించినందుకు అభి నందించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఎస్పి జేవీ సంతోష్ , వెల్ఫేర్ ఆర్.ఐ ఎల్. గోపీనాథ్ ఏఏవో టి.దుర్గా ప్రసాద్ పల్నాడు జిల్లా పోలీసు సంఘ అధ్యక్షులు మాణిక్యాలరావు పాల్గొన్నారు.

ఘనంగా అక్షయ తృతీయ ఉత్సవ వేడుకలు

విశాలాంధ్ర - వినుకొండ : అతి పురాతనమైన కొండమెట్ల వద్ద వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో అక్షయ తృతీయ ఉత్సవ వేడుకలు ఆలయ కార్య నిర్వాహక నిచ్చన్నదానా ప్రధాన సేవ కులు జాజులు మాల్యాద్రి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున నాలుగు గంటల 15 నిమిషాలకు శ్రీ స్వామి అమ్మవార్లకు పంచసూక్తములతో అభిషేక కార్యక్రమం నిర్వహించి అనంతరం స్వామికి చందనోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీనియర్ న్యాయవాది ఎక్స్ ఏ జి పి, ఏపీఎస్ఆర్టీసీ టిడిపి కార్మిక పరిషత్ గౌరవ అధ్యక్షులు పొట్లూరి సైదారావు ముఖ్యఅతిథిగా పాల్గొని విశ్వమాత గోసంరక్షణ ఆశ్రమ స్లాబ్ నిర్మాణ పనులకు కొబ్బరి కాయ కొట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ. నిత్య అన్నదానం జరుగుతున్న ఏకైక లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం, ఇటువంటి ఆశ్రమ నిర్మాణ పనులను రాబోయే రోజుల్లో క్షేత్రంగా ఆవిర్భా విస్తుందని అన్నారు. చీఫ్ విప్ ఎమ్మెల్యే ఆఫీస్ నుండి జీవీ రమణ, పీవీ సురేష్ ప్రత్యేకంగా పాల్గొని ఆశ్రమ నిర్మాణమునకు కొబ్బరి కాయ కొట్టారు. వారు మాట్లా డుతూ. చారిత్రాత్మ కమైన ఈ దేవస్థానంలో జరుగు తున్న పనులు భవిష్యత్తులో వినుకొండ పట్టణ ప్రజలకు ఆధ్యాత్మిక సనాతన లైబ్రరీని ఏర్పాటు చేయ డం ఎంతో గొప్ప విషయంగా వారు పేర్కొన్నారు. అనం తరం అన్నదానం విచ్చేసిన భక్తులకు ఆలయ సేవ కులు జాజుల మాల్యాద్రి ఆధ్వర్యంలో మహిళా భక్త బృందం ఆధ్వర్యంలో అన్న సంతర్పణ కార్యక్ర మాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బద్దిక నరసింహా రావు, మహిళా భక్త బృందం ఏటుకూరి కృష్ణవేణి, పిడతల రమ, జనసేన మహిళ నాయకు రాలు ఉషా, సరోజనమ్మ, విష్ణుకుండి నగర్ మహిళా భక్త బృందం పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు.

సాదాసీదాగా మున్సిపల్ సమావేశం

విశాలాంధ్ర - చిలకలూరిపేట : మున్సిపల్ సమావేశం సాదాసీదాగా ముగిసింది. మైలవరపు గుం డయ్య కౌన్సిల్ హాలులో చైర్మన్ షేక్ రఫాని అధ్యక్షతన మొదలైన సమావేశంలో కౌన్సిల్ సభ్యుడు బేరింగ్ మౌలాలి ప్రతిపాదన మేరకు పహల్గాంలో పర్యాటకు లపై ఉగ్రదాడిలో అశువులు బాసిన వారికి సంతాపం గా ఒక నిమిషం మౌనం పాటిం చారు. అనంతరం ఎ జెండాలోని 37 అంశాలను ఆమోదిం చారు. అనంత రం అనేక అంశాలపై సభ్యులు ప్రస్తావిం చారు. బేరిం గ్ మౌలాలి మాట్లాడుతూ పట్టణంలోని పలు ప్రాంతాల్లో బస్ షల్టర్లు ఏర్పాటు చేయడంపై హర్షం ప్రకటించారు. అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి శిలాఫలాకాలు ఏర్పాటు చేయాలని కోరారు. వైస్ చైర్మ న్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పట్టణంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, పండరీపురంలో సైతం తాగునీటి సమస్య తలెత్తడం శోచనీయమని, ఇదే అం శంపై ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సైతం ఆగ్రహం వ్యక్తం చేశారని గుర్తు చేశారు. టీడీపీ పక్ష నాయ కుడు గంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ గతంలో నిబంధనలు అతిక్రమించి, కాల్వల మార్గాలను మార్చి నిర్మాణం చేసిన కట్టడంపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని మాట్లాడుతూ మున్సిపల్ సమావేశాల్లోనే కాకుండా తమ తమ వార్డుల సమస్యలను కౌన్సిల్ సభ్యులు నేరు గా అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.

తాగునీటి సమస్యలు పరిష్కరిస్తున్నాం....

తాగునీటి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తు న్నట్లు మున్సిపల్ కమిషనర్ పి శ్రీహరిబాబు, డీఈఈ అబ్దుల్ రహీంలు తెలిపారు. పట్టణంలో ఏ ప్రాంతంలోనైనా తాగునీటి సమస్య ఉన్నట్లు ఫిర్యాదు వస్తే వెంటనే స్పందిస్తున్నట్లు వెల్లడించారు. చెట్ల నరికివేత విషయంపై కమిషనర్ స్పందిస్తూ గతంలో గాంధీపార్కులో టేకు చెట్టు ను పొరపాటును అప్పట్లో లీజుకు తీసుకున్న నర్సరీ వారు కొట్టివేశారని, దాన్ని మున్సిపాలిటీ స్వాధీనం చేసుకుందన్నారు.

మైనార్టీ సబ్సిడీ రుణాలు విడుదల పై హర్షం :షేక్ ఖాజావలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : మైనార్టీ సబ్సిడీ రుణాలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయటం పట్ల ముస్లిం హక్కుల పోరాట సమితి (ఎంహెచ్‌పీఎస్)రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఖాజావలి హర్షం వ్యక్తంచేశారు. ఈ మేరకు బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఆరు సంవత్సరాలుగా మైనార్టీలకు ఎటువంటి రుణాలు ఇవ్వలేదన్నారు. మైనార్టీల మనోభావాలను గుర్తించి రాష్ట్ర సీఎం చంద్రబాబు, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎండి ఫారుక్ సబ్సిడీ రుణాలు విడుదల చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. సబ్సిడీ రుణాలకు రాష్ట్ర ప్రభుత్వం 152 కోట్ల 50 లక్షల రూపాయలు నిధులను విడుదల చేయటం హర్షణీయమని, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఉన్న ఐదు సంవత్సరాల కాలంలో ఒక రూపాయి కూడా నిధులు విడుదల చేయలేదన్నారు. మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేశా రని, మైనార్టీలకు ఇచ్చిన హామీ మేరకు చంద్రబాబు మాట నిలబెట్టుకున్నారని ఆయన అన్నారు. 21నుండి 55 సంవత్సరాల వరకు మైనార్టీలు ఈ రుణాలను పొందటానికి అర్హులని, సుమారు 20వేల మంది లబ్ధిదారు లుగా ప్రయోజనం పొందనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్‌పీఎస్ నాయకులు షేక్ సిరాజ్, షేక్ షాకీర్, షేక్ యాసిన్ పాల్గొన్నారు.

జిల్లా పోలీస్ ఫిర్యాదుల ప్రాధికార సంస్థ : గుంటూరు

(ప్లాట్ నం. 106 & 107, లాస్య-2 అపార్ట్‌మెంట్, కాజా, గుంటూరు జిల్లా

సంక్షిప్త టెండరు నోటీసు

సంక్షిప్త టెండరు ప్రకటన నెంబర్ 20/2025 తేది : 30-04-2025

గుంటూరు జిల్లా పోలీస్ ఫిర్యాదుల ప్రాధికార సంస్థకు అద్దెకు ఒక దానికి **రూ.60,000/-** రెండవ దానికి **రూ.45,000** చొప్పున ఆర్థిక శాఖ జీవో 87 మరియు ఇతర ప్రభుత్వ మార్గదర్శకాలకు లోబడి అద్దెకు రెండు కార్లు సరఫరా చేయుట. ఆసక్తి కలవారు **6-5-2025వ** తేదీలోగా పైన పేర్కొన్న చిరునామాకు టెండర్ దాఖలు చేయవచ్చును.

CHAIRMAN: DPCA, Guntur

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) మాచర్ల వారి కోర్టులో

OS : 117/2020

బిట్వీన్ :
చీతిరాల హనుమంతరావు .... వాది
వర్సెస్
చీతిరాల వేణుగోపాలరావు .... ప్రతివాది
To,
చేతిరాల వేణుగోపాలరావు, తండ్రి కృష్ణమూర్తి
ఓల్డ్ టౌన్, 4వ వార్డు, మాచర్ల టౌన్ మరియు పల్నాడు జిల్లా.

పై నెంబరు ప్రామిసరీ నోటు దావాలో శ్రీకోర్టు వారు నీకు ఎన్నిమార్లు సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున దావాను **14-5-2025న** నీ యొక్క హాజరు నిమిత్తం వేసినారు. కావున నీవు పై తేదీన పై కోర్టులో **ఉదయం 10:30** గంటలకు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరు అయ్యి నీకు గల ఆక్షేపణలను తెలియజేసుకొన వలసింది. లేని యెడల దావా నీ పరోక్షంగా తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియపరచడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది. **14-5-2025**

జే.నాగేశ్వరరావు, బికాం, బిఎల్,
వాది తరపు న్యాయవాది
రామాటాకీసు దగ్గర మాచర్ల

విశాలాంధ్ర

తొలగించిన విద్యుత్ ఉద్యోగులను విధుల్లో చేర్చుకోవాలి

విశాలాంధ్ర-నరసరావుపేట: పల్నాడు జిల్లా వినుకొండలో 16 మందిని, సత్తెనపల్లిలో 19 మంది విద్యుత్ కాంట్రాక్టు ఉద్యోగులను తొలగించటం దారుణమని, వారిని వెంటనే విధుల్లో తీసుకోని పక్షంలో ఐక్య పోరాటాలకు సిద్ధమౌ తామని ఏఐటీయూసీ అనుబంధ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.బాలకాశి చెప్పారు. బుధవారం పల్నాడు జిల్లా జనరల్ బాడీ సమావేశం నరసరావు పేట అవ్వారి భావన్నారాయణ భవన్ (ఏఐటీ యూసీ)లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబాలకు చెందిన ఉద్యోగులను తొలగించటం అమానుషమని, వారిని తిరిగి ఉద్యోగాల్లో తీసుకోవడానికి ఎమ్మెల్యేలు సహకరించాలని కోరారు. లేని పక్షంలో బాధిత కార్మికులతో కలసి ఐక్యపోరాటాలకు సిద్ధమౌతామని హెచ్చ రించారు. సమావేశంలో పాల్గొన్న ఏఐటీయూసీ పల్నాడు జిల్లా కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ విద్యుత్ కార్మికుల పోరాటాలకు పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్య దర్శి పి.శ్రీనివాసరావు,జాన్ కుమార్ల, బాలకృష్ణ, సీపీఐ నగర కార్యదర్శి సత్యనారాయణ రాజు. కార్మికులు పాల్గొన్నారు.

సింహాచలం ఘటన అత్యంత బాధాకరం

మేకపోతుల శ్రీనివాసరెడ్డి

విశాలాంధ్ర - మాచర్ల : విశాఖపట్నంలోని సింహాచలం చందనోత్సవంలో ఏడుగురు భక్తులు దుర్మరణం చెందిన ఘటన బాధాకరమని సిపిఐ మాచర్ల ఏరియా కార్యదర్శి మేకపోతుల శ్రీనివాసరెడ్డి అన్నారు.బుధవారం పార్టీ కార్యాలయంలో సింహాచలం ఘటనపై ఆయన స్పందించిమాట్లాడుతూ సింహాచలం ఘటన ముమ్మాటికి ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యమేనన్నారు. యేటా చందనో త్సవానికి సుమారు 3 లక్షలకు పైగా భక్తులు వస్తారని అంచనాలు ఉన్నప్పటికీ అధికారులు భద్రతా చర్యలు చేపట్టకపోవడంలో అర్థం లేదన్నారు. ఒకే కుటుంబంలో నలుగురు వ్యక్తులు చనిపోవడం అత్యంత బాధాకరమన్నారు. వర్షం. గాలికి గోడలు కూలుతున్నాయంటే నాణ్యతా ప్రమాణాలు ఏమాత్రం పాటించారో ఇట్టే అర్థమవుతుందన్నారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.50లక్షలు ఆర్థిక సాయం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఘటనకు బాధ్యులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం గట్టి చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

అడిషనల్ కమిషనర్‌కు సార్వత్రిక సమ్మె నోటీస్

విశాలాంధ్ర - మంగళగిరి : కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా ఈనెల 20వ తేదీన జరిగే సార్వత్రిక జరిగే సమ్మె నోటీసు ను బుధవారం సిఐటియు, ఏఐటీయూసీ నాయకులు కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ శకుంతలను కలిసి సమ్మె నోటీస్ అందజేశారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని అందువలన మున్సిపల్ కార్మికులంతా సమ్మెలో పాల్గొనే విధంగా సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందని కార్మిక సంఘాల నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ గుంటూరు జిల్లా సహాయ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, జి దుర్గారావు, బి వెంకటేశ్వరరావు, సిఐటియు జిల్లా నాయకులు ఎస్ ఎస్ చెంగయ్య, వివి జవహర్లాల్, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షురాలు ఎం వెంకటేశ్వర్లమ్మ, పాల్గొన్నారు.

నంది స్కూల్‌కు మాజీ ఉప రాష్ట్రపతి అభినందనలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులు 75 శాతం ప్రతిభ కనబర్చారు. నంది స్కూల్‌లో పదో తరగతి విద్యార్థిని ఎన్.స్నేహిత 600 మార్కులకు 588 మార్కులు రావడంపై మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు సంతోషం వ్యక్తంచేశారు. ఈ మేరకు బుధవారం విజయవాడలో మాజీ ఉప రాష్ట్రపతిని నంది స్కూల్ చైర్మన్ కాళహస్తి సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రతిభా కర పత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. వెంకయ్య నాయుడు మాట్లాడుతూ నంది స్కూల్‌లో వందకు వంద శాతం ఉత్తీర్ణత సాధించడం గొప్ప విషయమన్నారు. పాఠశాల పాలకవర్గాన్ని ఆయన ఈ సందర్భంగా అభినందించారు. ఈ విద్యా సంస్థను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని ఆయన సూచించారు.

ప్రధాని సభను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - నరసరావుపేట : భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ నెల రెండో తారీఖున అమరావతి రాజధాని పురనిర్మాణ కార్యక్రమంలో పర్యటించనున్న నేపథ్యంలో పల్నాడు జిల్లా నుండి 800బస్సులలో జనాలను చేరవేసే ప్రక్రియలో భాగంగా అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు ఆదేశించారు. శని వారం జిల్లా అధికారులు, మండల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి తగు సూచనలు సలహాలు అందజేశారు. ప్రతి బస్సులో మెడికల్ కిట్లతో పాటు ఒక ఆశావర్కర్‌ను కూడా ఉంచాలని ఆయన సూచించారు. అంతేకాకుండా బస్సులలో వచ్చే ప్రజలందరికీ అవసరమైన మంచినీటి వసతి, ఉదయాన్నే అల్పాహారం , భోజనం వసతులు ఏర్పాటు చేయాలన్నారు. క్రమంగా ఉన్నాను రేపు నుంచి నెల్లూరు భోజనాలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రాత్రి పదింటికల్లా బస్సులను సమాయత్తం చేసుకోవాలన్నారు. మధ్యాహ్నం ఒంటి గంట కల్లా సభా స్థలికి చేరుకునే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. మండల ప్రత్యేక అధికారులు సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని కార్యక్రమాన్ని విజయవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలోని అధికారులు పాల్గొన్నారు.

మేడే అరుణ పతాకాలను వాడవాడలా ఆవిష్కరించండి

విశాలాంధ్ర-మంగళగిరి : మేడే అరుణ పతాకాలను వాడవాడలా ఆవిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి, సీపీఐ పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్ పిలుపునిచ్చారు. బుధవారం మంగళగిరి పట్టణంలోని వేములపల్లి శ్రీకృష్ణ భవన్ ఏఐటీయూసీ కార్యాలయంలో మున్సిపల్ కార్మికుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి నందం బ్రహ్మేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అన్నవరపు ప్రభాకర్ మాట్లా డుతూ కార్మికుల హక్కులను కాపాడడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయన్నారు. కార్పొరేటర్లకు దాసోహమై కార్మిక వర్గాన్ని అణచివేతకు గురిచేస్తున్నాయని ఆయన అన్నారు. ఎంతో మంది ప్రాణ త్యాగాలతో సాధించుకున్న కార్మిక హక్కులను సైతం నాలుగు కోడ్‌లుగా విభజించి కార్పొరేట్లకు అనుకూలంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వత్తాసు పలుకుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మిక వర్గం మొత్తం ఏకమై వాడవాడలా అరుణ పతాకాలను రెపరెపలాడించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దుర్గారావు, రాచకొండ శివ, బాపనపల్లి వెంకటేశ్వరరావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్‌నాయకులు,కార్యకర్తలుపాల్గొన్నారు.

ఆంధ్రులు గర్వపడేలా అమరావతి నిర్మాణం

ఏపీ ఐడీసీ చైర్మన్ దేగల

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : వైసీపీ ప్రభుత్వ హయాంలో విధ్వంసానికి గురైన అమరావతి రాజధాని అభివృద్ధిని తిరిగి పట్టాలు ఎక్కించేందుకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, ఆంధ్రులు గర్వపడేలా అమరావతి నిర్మాణం జరగనుందని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దేగల ప్రభాకర్ అన్నారు. అర్బన్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మే 2వ తేదీన ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా జరగనున్న అమరావతి నిర్మాణ పనుల పునః ప్రారంభోత్సవంలో ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. రాజధానిలో పునర్నిర్మాణ పనులకు ప్రభుత్వం పరిపాలనా అనుమతులు మంజూరు చేసిందన్నారు. ప్రపంచ బ్యాంకు, ఏడీబీల నుంచి రుణం మంజూరైందని, జర్మనీకి చెందిన డెవలప్ మెంట్ బ్యాంకు కేఎఫ్ డబ్ల్యూ నుంచి రుణం పొందేందుకు కూటమి ప్రభుత్వం ప్రయ త్నాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజా రాజధాని అమరావతి పూర్తయితే 175 నియోజకవర్గాల యువతకు ఉద్యోగాలు, ఉపాధి దొరుకుతుందన్నారు.

మేడేను విజయవంతం చేయండి

-కోట మాల్యాద్రి

విశాలాంధ్ర - గుంటూరు : మున్సిపల్ సానిటరీ డివిజన్ మీటింగ్లో మున్సిపల్ కార్మికులు రేపు ఉదయం రేగుల రాఘవయ్య భవన్ నుండి జరిగే ప్రదర్శనలో ఉదయం 10:30 గంటలకు మున్సిపల్ కార్యాలయం వద్ద నుండి ప్రదర్శనలో పాల్గొని విజయవంతం చేయాలని, ముగింపు సభ మల్లయ్య లింగం భవన్లో జరుగుతుందని పాల్గొని విజయవంతం చేయాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి కోటా మాల్యాద్రి మున్సిపల్ కార్మికులకు బుధవారం పిలుపునిచ్చారు.

ఖనిజ సంపదను విదేశీయులకు దోచిపెట్టేందుకే

మావోయిస్టులపై దాడులు

విశాలాంధ్ర - మంగళగిరి : జార్ఖండ్, చత్తీస్‌ఘడ్ అడవుల్లోని ఖనిజ సంపదను విదేశీయులకు దోచిపెట్టేందుకే ప్రధాని మోదీ, కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్‌షాలు మావోయి స్టులపై దాడులు చేయిస్తు న్నారని ప్రముఖ న్యాయవాది పచ్చల శ్యాంబాబు విమ ర్శించారు. శాంతి చర్చలకు వస్తామంటూ మావోయిస్టులు ప్రకటిస్తున్నప్పటికీ వారిని అంత మొందించడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. మంగళగిరి ప్రెస్ క్లబ్‌లో ఆయన బుధవారం మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. తెలంగాణ, చత్తీస్‌ఘడ్ పరిధి కర్రెగుట్టలు వద్ద ఇటీవల 38 మంది మావో యిస్టు లను హతమార్చారని అన్నారు. అన్యాయాన్ని నిలదీసి ప్రశ్నించే వారే మావోయిస్టులు అని అన్నారు. అటువంటి వారిని అంతమొందించి, అడ్డు తొలగించుకొని తద్వారా ఖనిజ సంపదను విదేశీయులకు అప్పగించాలని కుట్ర పన్నారని ఆరోపించారు. మావోయిస్టుల ఎజెండాను అమలు చేస్తామని తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారని తెలిపారు. తెలంగాణ ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం వారిని చర్చలకు ఆహ్వానించారని తెలిపారు. మావోయిస్టులను మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు దేశభక్తు లుగా చిత్రీకరించారని తెలిపారు.

మావోయి స్టులను దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి చర్చలకు ఆహ్వానించారని అన్నారు. వీరంతా మావోయి స్టులను గుర్తించి ఈ విధంగా ప్రాధాన్యతనిస్తే ఎన్డీఏ ప్రభుత్వం మాత్రం మావోయిస్టులను అంతమొందించాలని చూడటం దారుణమని మండిపడ్డారు. మావోయిస్టులు కూడా భారతీయులేనని అన్నారు.

రాజధాని పున: ప్రారంభోత్సావాన్ని జయప్రదం చేయండి

విశాలాంధ్ర-మంగళగిరి : అమరావతి రాజధానిలో మే రెండవ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించే అమరావతి పునః ప్రారంభానికి అమరావతిలోని 29 గ్రామాల ప్రజ లతో పాటు రాష్ట్ర నలుమూలల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి దానబోయిన సుందరరావు యాదవ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళగిరిలో టీడీపీత నాయకులు బత్తుల నాగరాజు ఆఫీసులో బుధవారం ఆయన మాట్లాడారు. ముఖ్య మంత్రిగా చంద్రబాబు నాయుడు గతంలో రాజధాని నిర్మాణం కోసం ఎంతో కృషి చేస్తే వైసీపీ ప్రభుత్వం రాజధానిని తీసివేయాలని, దానిలోని సామాగ్రిని దారి మళ్లించారని విమర్శించారు. రైతు లు 33 వేల ఎకరాలు రాజధాని నిర్మాణం కోసం ఇస్తే మహిళలు, రైతులు అని కూడా చూడకుండా వారిని కొట్టించి అక్రమ కేసులు బనాయించారన్నారు. రాజధాని తెస్తామని మంత్రి నారా లోకేష్ శబధం చేశారని, లోకేష్ మాట నిలుపుకున్నారని ఆయన అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రకటించిన విధులే కాకుండా రెండో తేదీన ప్రారంభంలో అదనంగా నిధులు ప్రకటిస్తారని అది మీరే చూస్తారని ఆయన అన్నారు. రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారథి మాట్లాడుతూ గత ప్రభుత్వం రాజధానిలు నిర్వీర్యం చేయాలని మూడు రాజధానులను తెచ్చి ప్రజలను భయభ్రాంతులకు గురి చేసిందన్నారు. కేంద్రం నుంచి మూడు రాజధానులు అంటూ నిధులు తెచ్చి దారి మళ్లించారని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు బత్తుల నాగరాజు, కొల్లి వెంకటరామయ్య చౌదరి, రుద్రు శ్రీనివాస్, మర్రి యేసుబాబు, తెలుగు యువత నాయకులు తోట శ్రీను బాబు పాల్గొన్నారు.

మే 3 న కె ఎల్ యూనివర్సిటీ క్యాంపస్ ప్లేసెమెంట్ సక్సెస్ మీట్

- 6 వేల మంది విద్యార్థులకు కంపెనీ ఆఫర్స్
- 4 వేల 7వందల మందికి ప్లేసెమెంట్స్
- 75 లక్షల రూపాయల ప్యాకేజీ దక్కించుకున్న కె ఎల్ విద్యార్థి
-సక్సెస్ మీట్ కార్యక్రమానికి అతిధులుగా మైక్రో సాఫ్ట్, ఫ్లిప్ కార్ట్, అమెజాన్ కంపెనీ ప్రతినిధులు

విశాలాంధ్ర విజయవాడ ఎడ్యుకేషన్ : క్యాంపస్ ప్లేసెమెంట్స్ లో కె ఎల్ యూనివర్సిటీ విజయవాడ, హైదరాబాద్ క్యాంపస్ విద్యార్థులు అత్యుత్తమ వార్షిక ప్యాకేజీలతో ప్లేసెమెంట్స్ సాధించారని యూనివర్సిటీ ఉప కులపతి డాక్టర్ సారధివర్మ తెలిపారు. విజయవాడలోని యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కె ఎల్ విద్యార్థులు పొందిన క్యాంపస్ ప్లేసెమెంట్స్ వివరాలను తెలియచేశారు. ఈ ఏడాది 75 లక్షల రూపాయల వార్షిక ప్యాకేజీతో తమ విద్యార్థి ప్లేసెమెంట్ సాధించటం గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు. 58 లక్షల రూపాయల ప్రీ ప్లేసెమెంట్ ఆఫర్ తో పాటు తమ విద్యార్థులు అనేక రికార్డ్స్ సాధించారాని పేర్కొన్నారు. ఈ ఏడాది 5 వందలకు పైగా కంపెనీలు యూనివర్సిటీని సందర్శించి రాత పరీక్ష, ఇంటర్వ్యూల ద్వారా విద్యార్థులను ఎంపిక చేసుకున్నారని చెప్పారు. ఈ ప్రక్రియలో భాగంగా 6 వేల మందికి పైగా విద్యార్థులు కంపెనీల నుంచి ఆఫర్ లెటర్స్ అందుకున్నారని, 4 వేల 7 వందల మంది విద్యార్థులు వివిధ ప్యాకేజీలలో ప్లేసెమెంట్స్ పొందారని వెల్లడించారు. 20 లక్షల నుంచి 50 లక్షల రూపాయల లోపు వార్షిక ప్యాకేజీలను 35 మందికి పైగా విద్యార్థులు దక్కించుకున్నారని, సూపర్ డ్రీమ్ కంపెనీలలో 150 మంది విద్యార్థులు ప్లేస్ అయ్యారని అన్నారు. భారత దేశ ప్రఖ్యాత సాఫ్ట్ వేర్ కంపెనీ టి సి ఎస్ లో ఒకేరోజు 617 మంది, కాప్ జెమినీ లో 493 మంది, టెక్ మహేంద్రలో 381 మంది విద్యార్థులు మంది ప్యాకేజీలతో ఆఫర్స్ పొందారని చెప్పారు. ఈ ఏడాది జర్మనీ, జపాన్, సింగపూర్, దుబాయ్, మలేషియా వంటి దేశాల్లో అంతర్జాతీయ ప్లేసెమెంట్స్ దక్కించుకున్నారని తెలియచేశారు. కె ఎల్ ఇంజనీరింగ్ విద్యార్థులు తమ 3 వ సంవత్సరంలోనే పలు జాతీయ, అంతర్జాతీయ కంపెనీలలో ఇంటర్న్‌షిప్ చేస్తున్నారని చెప్పారు. కోర్ కంపెనీ ప్లేసెమెంట్స్ లలో కూడా తమ విద్యార్థులు అత్యద్భుత ప్రతిభ కనబరచి ప్లేసెమెంట్స్ పొందటం విశేషమని అన్నారు. యూనివర్సిటీ నైపుణ్యాభివృద్ధి విభాగం డీన్ డాక్టర్ శ్రీనాథ్ మాట్లాడుతూ 34 నైపుణ్యాభివృద్ధి కేంద్రాల ద్వారా 452 మంది అధ్యాపకులు విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించేలా ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని అలాగే పారిశ్రామిక అనుబంధ శిక్షణ ఇవ్వటం ద్వారా తమ విద్యార్థులు నాణ్యమైన ప్లేసెమెంట్స్ పొందగలుగుతున్నారని స్పష్టం చేశారు. తమ యూనివర్సిటీ విద్యార్థులు క్యాంపస్ ప్లేసెమెంట్స్ లో సాధించిన విజయాలను దృష్టిలో పెట్టుకుని విద్యార్థులందరిలో ఉత్సాహన్ని నింపేందుకు క్యాంపస్ ప్లేసెమెంట్స్ విజయోత్సవాన్ని మే 3 వ తేదీన వడ్డేశ్వరంలోని యూనివర్సిటీ క్యాంపస్ లో ఘనంగా నిర్వహించనున్నట్లు యూనివర్సిటీ ప్లేసెమెంట్స్ విభాగం డీన్ ఎన్ బి వి ప్రసాద్ చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రఖ్యాత సంస్థలైన మైక్రోసాఫ్ట్, ఫ్లిప్ కార్ట్, అమెజాన్, సిస్కో వంటి కంపెనీలతో పాటు ప్రముఖ కార్పొరేట్ కంపెనీలకు చెందిన ప్రతినిధులు కూడా పాల్గొంటున్నారని చెప్పారు. కె ఎల్ విద్యాసంస్థలో చదివే ప్రతి ఒక్క విద్యార్థికీ క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రాం కింద ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని, తద్వారా విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందిస్తూ వారిని అత్యుత్తమ ప్యాకేజీలు పొందేలా ప్రణాళిక అమలు చేస్తున్నట్టు ఆయన చెప్పారు. ఈ సమావేశంలో యూనివర్సిటీ అడ్మిషన్స్ డైరెక్టర్ డాక్టర్ జె. శ్రీనివాసరావు, ఎం హెచ్ ఎస్ విభాగం డీన్ డాక్టర్ కిషోర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఆకుమర్రు ప్రభుత్వ పాఠశాలలో అదనపు గదుల నిర్మాణం కోసం లక్ష విరాళం లంకిశెట్టి దంపతులు

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : గూడూరు మండలం ఆకుమర్రు గ్రామంలో పెడన శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ప్రోత్సాహంతో ముఖ్యంగా ఆడపిల్లలు దూర ప్రాంతానికి వెళ్లకుండా ఆలోచన చేసి అప్పర్ ప్రైమరీ స్కూలును హై స్కూల్ స్థాయికి పెంచడం ఎంతో అభినందనీయమని మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ అన్నారు. తమ పూర్వీకుల గ్రామమైన ఆకుమర్రు గ్రామంలో విద్యకు ప్రాధాన్యత నిస్తూ పెడన శాసనసభ్యులు తీసుకున్న నిర్ణయం హర్షనీయ మన్నారు. ఈ సందర్భంగా తనవంతు సాయంగా లంకిశెట్టి బాలాజీ దంపతులు బుధవారం పాఠశాలలోని అదనపు గదుల నిర్మాణం కోసం లక్ష రూపాయల విరాళంను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మరియు గ్రామ మాజీ సర్పంచ్ గోపీ నాగబాబు మరియు గ్రామ పెద్దలకు మచిలీపట్నం లోని ఆఫీసు నందు అందజేశారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు వారి నియోజకవర్గ ప్రజల పరిధిలో ఎక్కడ అవసరం ఉందో అక్కడ గుర్తించి ప్రజల అవసరాలను తీర్చినపుడు ప్రజల గుండెల్లో వారు పదిలంగా ఉంటారని, గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు మేధావులుగా ఎదుగుతున్నారని చెప్పడానికి ఉదాహరణ గా కృత్తివెన్ను మండలం నుండి ముత్యాలరాజు ఐఏఎస్ ఆఫీసర్ గా ఎదగడం అన్నారు. ఆకుమర్రు గ్రామంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించిన లంకిశెట్టి బాలాజీ కుటుంబ సభ్యులు నేడు గ్రామంలో పాఠశాల అభివృద్ధికి విరాళం అందజేయటం అభినందనీయమని మాజీ సర్పంచ్ గోపీ నాగబాబు అన్నారు. రాబోయే విద్యా సంవత్సరం నుండి హైస్కూల్ క్లాసులు ప్రారంభమవుతాయని తెలిపారు. ఆకుమర్రు గ్రామ అభివృద్ధికి పెడన శాసన సభ్యులు కృష్ణప్రసాద్ ఇస్తున్న సహకారం మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుమర్రు గ్రామ మాజీ వీఆర్వో లంకిశెట్టి సాయిబాబు, తాడేపల్లి రమేష్, మల్లంపల్లి వీర వెంకట రామాంజనేయులుబాబు, ఎస్‌బిఐ విశ్రాంత ఉద్యోగి లీలా ప్రసాద్, స్కూలు ప్రధానోపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

అక్షయ తృతీయ సందర్భంగా శ్రీ సత్యసాయి చలివేంద్రం నందు మజ్జిగ పంపిణీ సమితి కన్వీనర్

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన "శ్రీ సత్యసాయి చలివేంద్రం" నందు అక్షయ తృతీయ సందర్భంగా సుమారు 6000 మందికి చల్లటి మజ్జిగను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సమితి కన్వీనర్ పోతుకూచి ఆంజనేయ కుమార్ మాట్లాడుతూ అక్షయతృతీయ అంటే బంగారం కొనడం కాదు, బంగారం లాంటి మంచి లక్షణాలు అలవాటు చేసుకోవడమని అన్నారు. కుచేలుడు బంగారు మనసుతో ఇచ్చిన అటుకులకు కృష్ణుడు కనక వర్షాన్ని కురిపించాడని, శంకరులు "భవతీ భిక్షాందేహి" అంటే బంగారు మనసుతో ఉసిరికాయని ఇస్తే కనకధార కురిసిందని, ఈనాడు మనం దాహంతో ఉన్నవారికి మంచినీటిని లేదా మజ్జిగని పంపిణీ చేసిన ఎడల భగవంతుని అనుగ్రహం సులభంగా పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి చలివేంద్ర సమన్వయకర్త బి.శైలజ, జిల్లా వేద విభాగ సమన్వయకర్త శ్రీ పాతూరి జ్ఞానేశ్వర శర్మ, శ్రీ అనుమకొండ వెంకటేశ్వరరావు, వడ్డి ఫణి, కొట్టి నాగమణి, ఎస్. లక్ష్మి మరియు శ్రీ పోలయ్య స్వామి భక్త బృందం సభ్యులు పాల్గొన్నారు.

యలమర్రులో వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరం

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలోని యలమర్రు గ్రేడ్:2 గ్రంథాలయంలో పాఠశాలల విద్యార్థుల కోసం వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నందున గ్రామంలోని విద్యార్థులు, చిన్నారులు ఎండలలో బయట తిరగకుండా సమయమును వృధా చేయకుండా స్థానిక గ్రంథాలయములో పుస్తక పఠనం చేసి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని గ్రేడ్ 2 యలమర్రు శాఖ అధికారిణి టి. విజయలక్ష్మి ఒక ప్రకటనలో బుధవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ కథలు, ఆటలు, పాటలు, వ్యాసరచన, దేశభక్తి గేయాలు, చెస్, క్యారమ్స్, అభ్యాసం చేయుట జరిగినదని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

రసూల్ ఘోరికి సింహాద్రి పరామర్శ

విశాలాంధ్ర-చల్లపల్లి: వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ నాయకులు రసూల్ ఘోరి తండ్రి యాసిన్ ఘోరీని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అవనిగడ్డ నియోజకవర్గ కన్వీనర్, మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు బుధవారం కలిసి పరామర్శించారు. ఇటీవల యాసిన్' ఘోరి అనారోగ్యానికి గురై విజయవాడలో గుండె ఆపరేషన్ చేయించుకుని క్రమంగా కోలుకుంటున్నారు. విషయం తెలుసుకున్న సింహాద్రి రమేష్ ఆయన ఇంటికి వెళ్ళి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకుని సాధారణ జీవనంలోకి రావాలని అక్షాంక్షించారు. ఆయన వెంట వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మోపిదేవి ద్వారకానద్, మత్తి రాంబాబు, మైనార్టీ సెల్ నాయకులు అబ్దుల్ అర్షద్, కమాల్, మహ్మద్ గయాజ్, సయ్యద్ రఫీ, సయ్యద్ జహీర్, కరీమ్ తదితరులు ఉన్నారు.

టీడీపీ నాయకులకు పరామర్శ

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అవనిగడ్డ నియోజకవర్గ కన్వీనర్, మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు టిడిపి నాయకులు మోర్ల ప్రసాద్, చల్లపల్లి వైస్ ఎంపిపి మోర్ల రాంబాబు, మోర్ల శివలను బుధవారం పరామర్శించారు. మోర్ల ప్రసాద్ భార్యా, రాంబాబు,శివల మాతృమూర్తి మోర్ల మల్లీశ్వరి కొన్ని రోజుల క్రితం బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి మృతి చెందారు. కాగా రమేష్ వారి ఇంటికి వెళ్ళి తొలుత మల్లీశ్వరి చిత్రపటం వద్ద పుష్పాలు ఉంచి నివాళులు అర్పించారు. అందరినీ పలకరించి పరామర్శించారు. ఆయన వెంట వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మోపిదేవి ద్వారకానద్, మత్తి రాంబాబు, మైనార్టీ సెల్ నాయకులు షేక్ రసూల్ ఘోరీ, అబ్దుల్ అర్షద్, కమాల్, మహ్మద్ గయాజ్, సయ్యద్ రఫీ, సయ్యద్ జహీర్, కరీమ్ తదితరులు ఉన్నారు.

అక్రమ అరెస్టులకు పాల్పడుతున్నారు

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : కూటమి ప్రభుత్వం వచ్చాక కుడా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలపై దాడులు జరుగుతున్నాయని ప్రధానంగా ఆర్థిక సంబంధించిన విషయాల్లో పోలీసులు నిరంకుశంగా వ్యవహరిస్తున్నారని అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నవరంగ్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు షేక్ జలీల్ డిమాండ్ చేశారు.బుధవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ హయంలో పోలీసు వ్యవస్థ అక్రమ అరెస్టులు చేస్తుందన్నారు.గుంటూరు జిల్లా లోని నల్లపాడు ఎస్ఐ పోలీస్ స్టేషన్ కు పిలిపించుకొని తనను అక్రమంగా అరెస్టుచేసి నిర్బంధించి లక్షలరూపాయలు డిమాండ్ చేశారని ఆరోపించారు.గతంలో తాను 30 లక్షలకు సొంత స్థలం బేరంపెట్టగా కొనుగోలుదారు 3 లక్షలు అడ్వాన్స్ ఇవ్వగా అతనిని పిలిపించి తనపై అక్రమ కేసులు పెట్టించారన్నారు. తన వద్దనున్న 2 ఏ టీ ఎమ్ కార్డులు కూడా లాక్కుని నాలుగు లక్షల 50 వేలు నగదు తీసుకున్నారన్నారు.వచ్చే నెలకు ఐదు లక్షలకు 2 పోస్ట్ డేటెడ్ చెక్కులు తీసుకున్నారన్నారు.పోలీసు వ్యవస్థ సిగ్గుతో తలదించుకునేలా పనిచేస్తుందని ఆవేదన వ్యక్తపరిచారు.అదే మనడిగితే హోమ్ మినిస్టర్,ఇతర పేర్లు చెపుతూ తాము ముడుపులు చెల్లించాలని చెపుతున్నారన్నారు. సీఎం చంద్రబాబు తక్షణం స్పందించి పోలీసు వ్యవస్థపై చర్యలు తీసుకోవాలన్నారు.

నవరంగ్ కాంగ్రెస్ పార్టీని స్థాపించి జాతీయ నాయకుడిగా ఎన్నికలలో రెండు మూడుసార్లు పాల్గొన్న తనపై పోలీసులు అక్రమ అరెస్టులకు పాల్పడడం సరికాదన్నారు. అన్యాయంగా పోలీసులు తనపై జరిపిన జులుంకు ప్రభుత్వం స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని తనకే ఇటువంటి పరిస్థితులు ఉంటే సామాన్య ప్రజల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. తక్షణం స్పందించి గుంటూరు జిల్లా ఎస్ పి సతీష్, నల్లపాడు సిఐ వంశీధర్, ఎస్ ఐ ని తక్షణం విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో పలువురు ముస్లీం నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తే మరిన్ని పథకాలు సాధిస్తా

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : ఆసియా యోగా స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్ గోల్డ్ మెడలిస్ట్ పోటీలలో మన దేశానికి తన ద్వార గోల్డ్ మెడల్ రావటం ఎంతో గర్వకారణంగా ఉందని ఆసియా యోగా స్పోర్ట్స్ ఛాంపియన్ బి. శిరీష తెలిపారు.బుధవారం గాంధీనగర్ ప్రెస్‌క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ యోగాలో ఎమ్ఎస్సీ, (ఎమ్ ఫిల్) వరకు పూర్తి చేశాను. వివిధ కళాశాలలో విద్యాసంస్థల్లో పనిచేస్తూ యోగ పోటీలో పాల్గొంటున్నానని,యోగాలో 18 సంవత్సరాల అనుభవం ఉందని ప్రభుత్వం ప్రోత్సహిస్తే దేశానికి మరిన్ని పథకాలు సాధిస్తా అన్నారు.అత్యుత్తమ సాంకేతికత,భాగస్వామ్యాన్ని ప్రదర్శించి, కళాత్మక యోగాసన పెయిర్ ఈవెంట్‌లో గెలవడం తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు.ఈ గెలుపుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు.న్యూఢిల్లీలో జరిగిన 2వ ఆసియా యోగా స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి భారతదేశానికి ప్రాతినిధ్యం వహించి గోల్డ్ మెడల్ సాధించి మన దేశానికి బంగారు పతకం తీసుకురావటం తనకు ఆనందాన్ని ఇచ్చింది అన్నారు. శిరీష యోగ అకాడమీ స్థాపించి పేద మధ్యతరగతులకు ఉచిత యోగా శిక్షణ ఇచ్చి వారి ఇంటర్నేషనల్ క్రీడాకారులుగా తయారు చేస్తానని అన్నారు.యోగ స్పోర్ట్స్ ఆసియా అంతటా ఉన్న ప్రతిభావంతులైన యోగులను ఒకచోట చేర్చిందని, ఈ స్పోర్ట్స్‌లో అసాధారణ నైపుణ్యం మరియు అంకితభావాన్ని ప్రదర్శించడం వల్లె మన దేశానికి గోల్డ్ మెడల్ వచ్చిందన్నారు. ఏపీ తరపున భారత జట్టుకు వైస్ కెప్టెన్ గా ఎన్నిక ఆవడం చాలా ఆనందంగా ఉందని ,ఈ ఛాంపియన్‌షిప్‌కు నా ప్రయాణం కృషి, పట్టుదల,యోగా పట్ల మక్కువతో ముందుకు సాగిందన్నారు. తనకు మద్దతు ఇచ్చిన కుటుంబ సభ్యులు బాలం సుబ్బారావు,గురువులు బి.సత్యనారాయణ రాజు, జి.సీతారామయ్య,ఎమ్.అంకమ్మ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.భారతీయ యోగాను ప్రపంచవ్యాప్తంగా ప్రోత్సహించడం, దాని ప్రయోజనాలు, సాంస్కృతిక ప్రాముఖ్యతను ప్రచారం చేయడం కొనసాగిస్తానన్నారు.

జాబు మేళాలో 118 మంది ఉద్యోగాలు

విశాలాంధ్ర, ఉయ్యూరు : స్థానిక ఏజి అండ్ జి సిద్ధార్థ కళాశాలలో బుధవారం నిర్వహించిన జాబ్ మేళాలో 118 అభ్యర్థులకు వివిధ సంస్థల్లో ఉద్యోగాలు లభించాయి. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ మరియు కళాశాలకు చెందిన కెరీర్ గైడెన్స్ మరియు ప్లేస్మెంట్ సెల్ వారు ఆధ్వర్యంలో, జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాలో, ఎమ్ఎస్ఎన్ ల్యాబొరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్, ఎన్ఎస్ ఇన్స్ట్రుమెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రింగిల్ ఐటి వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్, కురాకు ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, ఎమ్ఆర్ఎఫ్ లిమిటెడ్, సుధీర్ టింబర్స్ ప్రైవేట్ లిమిటెడ్, ముత్తూట్ మనీ లిమిటెడ్, భారత్ ఫైనాన్సియల్ ఇంక్లూజన్ లిమిటెడ్, మెడ్ప్లస్ హెల్త్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, పేటిఎమ్, శివ్ పార్వతి ఎంటర్ప్రైజెస్ వంటి ప్రముఖ కంపెనీలు వారు పాల్గొన్నారని ఉపాధి అధికారి/డిజిగ్నేటెడ్ ఆఫీసర్ డి. విక్టర్ బాబు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ. జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి.నరేష్ కుమార్,టి.. మధు డిస్టిక్ ప్లేసమెంట్ ఆఫీసర్ లు తెలిపారు . ఈ కార్యక్రమమునకు వివిధ ప్రాంతముల విద్యార్ధిని, విద్యార్థులు హాజరు అయ్యి తమ నైపుణ్యలను వివరించారు. ఈ కార్యక్రమం నందు మొత్తం 207 మంది విద్యార్థులు హాజరు కాగా 118 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక అయినట్టు.ఉపాధిశిక్షణాధికారి సి. హెచ్.అనిల్ కుమార్.తెలియచేసారు కిషోర్. .శ్రీనివాసరావు పర్యవేక్షించారు . ఈ కార్యక్రమం నందు కళాశాల ప్రిన్సిపాల్

జీవో 77 రద్దు చేయకుండా ఐసెట్ పరీక్ష నిర్వహిస్తే అడ్డుకుంటాం

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : పీజీ చదవాలనుకునే పేద విద్యార్థులకు గుదిబండల మారినటువంటి జీవో నెంబర్ 77ను రద్దు చేసి 2025 ఐసెట్ పరీక్షను నిర్వహించాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి యాగంటి వెంకట్ గోపి డిమాండ్ చేశారు. బుధవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం 2020లో ప్రైవేట్ కళాశాలలో పీజీ చదవాలనుకునే విద్యార్థులకు ఆశలని అడియాశలు చేస్తూ జీవో నెంబర్ 77 తీసుకొచ్చిన మొదటి రోజు నుంచి వ్యతిరేకిస్తూ వస్తుంది.అంతేకాకుండా ఎన్నో ఉద్యమాలు చేసింది గత ప్రభుత్వాన్ని ఎండగట్టిందన్నారు.అప్పటి ప్రతిపక్ష నాయకులు ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను పలుమార్లు కలిసి జీవో నెంబర్ 77 పై చర్చించడం జరిగింది యువగళం పాదయాత్రలో కూడా చాలాచోట్ల విద్యార్థులకి ఇబ్బందిగా మారినటువంటి జీవో నెంబర్ 77ను అధికారం లోకి వచ్చిన వెంటనే రద్దుచేసి పీజీ చదవాలి అనుకున్న విద్యార్థులకు బహుమతిగా ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని తుంగలో తొక్కి విద్యార్థులకు అన్యాయం చేసి ప్రభుత్వ వచ్చిన తరువాత రెండవ విద్యా సంవత్సరంలో కూడా జీవో నెంబర్ 77పై ఎటువంటి హామీ ఇవ్వకుండా పరీక్ష నిర్వహించడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. మే 7 నుంచి ప్రారంభమయ్యే ఐసెట్ పరీక్షలకు ముందుగానే జీవో నెం 77 ని రద్దు చేస్తున్నట్టు ప్రకటించకపోతే రాష్ట్రవ్యాప్తంగా జరగబోయే ఐసెట్ పరీక్షను అడ్డుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్య సమితి సభ్యులు దుర్గారావు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అఖిల్, ధీరజ్ లు, మరియు మురళి అబ్దుల్ రియాజ్ పాల్గొన్నారు.

మహాకవి శ్రీ శ్రీ కి నివాళులు

విశాలాంధ్ర-తిరువూరు: మహాకవి శ్రీ శ్రీ జయంతిని పురస్కరించుకొని బుధవారం స్థానిక సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలోవేదిక ప్రతినిధులు ఆయన చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. గంగాధర్ శ్రీ శ్రీ జీవిత చరిత్ర వివరాలు తెలిపారు. నాయకులు యం.హరికృష్ణ ,యం రాం ప్రదీప్,కె.పాపారావు, ఎస్.జగన్మోహన్ రావు, బి.వెంకటేశ్వరరావు, ఏ. రవి, కె. వెంకట రత్నం తదితరులు పాల్గొన్నారు.

గంగానమ్మకు పట్టు వస్త్రాలు

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలోని భూషణగుళ్ళ గ్రామంలో వేంచేసియున్న గంగానమ్మ 20వ వార్షికోత్సవ సందర్భంగా గ్రామ ప్రజల తరపున అమ్మవారికి పట్టు వస్త్రాలు పసుపు కుంకుమ ను తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు సంపంగి శ్రీకాంత్ బుధవారం అందించారు. అనంతరం గ్రామస్తులచే భక్తులకు అన్న సమారాధన జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కలిగి ఉండాలని నగరపాలక సంస్థ అగ్నిమాపక అధికారులు పిలుపునిచ్చారు. నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు అగ్ని ప్రమాదాలను నివారణపై స్థానిక చందన బ్రదర్స్ మాల్, సౌత్ ఇండియా షాపింగ్ మాల్, ఏలూరు రోడ్‌లోని పలు వ్యాపార సంస్థల అధికారులు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో అగ్ని ప్రమాదం జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన నివారణ చర్యలు, అగ్ని ప్రమాద నిరోధక పరికరాలను ఉపయోగించే విధానం, అగ్ని

ప్రమాదం జరిగినప్పుడు మంటలను ఎలా ఆర్పాలి, ఎలాంటి పరికరాలను ఉపయోగించాలి, ఫైర్ స్ప్రింక్లర్స్, స్మోక్ డిటెక్టర్స్, ఎక్కడెక్కడ అమర్చాలి, వాటి వలన స్మోక్ అలారం ఎలా వస్తుంది, అగ్ని ప్రమాదం జరగకుండా కాంప్లెక్స్ చుట్టూ ఫైర్ సేఫ్టీ మెజర్స్ ఏమేం ఉండాలి వంటి విషయాలపై వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రీజినల్ ఫైర్ ఆఫీసర్ వెంకటేశ్వర్‌రావు, జిల్లా ఫైర్ ఆఫీసర్ మాల్యాద్రి, స్టేషన్‌ఫైర్ ఆఫీసర్ రాజా, సిబ్బంది, వ్యాపార సంస్థల ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - దుగ్గి: ప్రతిఒక్కరూ గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ అధికారి పి.వేణుగోపి అన్నారు. వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా బుధవారం స్థానిక శాఖా గ్రంథాలయంలో క్యారమ్ బోర్డ్ ఆట ఆడించారు. 11 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

వేసవి శిక్షణా తరగతులు



విశాలాంధ్ర - తెనాలి : స్థానిక నెహ్రూరోడ్డులోని శాఖా గ్రంథాలయం తెనాలి నందు నిర్వహిస్తున్న వేసవి శిక్షణా తరగతులు ఉదయం 8 నుండి 11 గంటల వరకు జరుగుతున్నాయని గ్రంథాలయ రికార్డు అసిస్టెంట్ లావణ్య తెలిపారు. 6వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు నీతి కథలు, మహనీయుల జీవిత విశేషాలు, పుస్తక పఠనం ద్వారా తెలుపుట జరిగిందన్నారు. శతక పద్యాలు, తెలుగు గ్రామర్ తెలుగు ఉపాధ్యాయులచే శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. గ్రంథాలయ ప్రాముఖ్యత, వాటిపై అవగాహన విద్యార్థుల భవిష్యత్తు అవసరాలకు గ్రంథాలయాలు ఏ రీతిగా దోహదపడుతున్నాయో వివరించారు. విద్యార్థులు ఈ వేసవి శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు దుస్తుల పంపిణీ

విశాలాంధ్ర - తెనాలి : యోగా గురువు కిషోర్ గురూజీ జన్మదినోత్సవ సందర్భంగా పట్టణ ప్రధాన కూడళ్ళలో పేదలకు తెనాలి, మంగళగిరి, గుంటూరు, రేపల్లె, ఖాజీపేట శాఖల యోగ శిష్య బృందాల ఆధ్వర్యంలో వస్త్రదానం చేసి, అల్పాహారం అందించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెనాలి 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి రాజశేఖర్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజల ఆరోగ్యానికి యోగా ఎంతో ముఖ్యమని, యోగాతో ప్రజలందరూ ఆరోగ్యాన్ని మానసిక వికాసాన్ని పొందాలని వివరించారు. అనంతరం పట్టణంలోని ప్రధాన కూడళ్ళల్లోని పేదలకు ఆయన చేతుల మీదుగా నూతన వస్త్రాలను అందజేశారు. కార్యక్రమంలో తాడికొండ శ్రీనివాసరావు, నాగరాజు, ముంత శ్రీనివాసరావు, కోమలదేవి, సూర్యనారాయణ, రాంబాబు, సుబ్బారావు, గోదావరి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ కమ్మవారి సేవా సమాఖ్య ట్రస్ట్ ఏర్పాటు

విశాలాంధ్ర - మంగళగిరి : మంగళగిరి పట్టణంలోని రాయల్ బాంకెట్స్ హాల్లో బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమ్మ పెద్దల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో భవిష్యత్తు అవసరాల దృష్ట్యా కమ్మవారి సేవ సమాఖ్య పేరిట ట్రస్టును ఏర్పాటు చేయడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ గని భాస్కరరావు, అధ్యక్షులుగా ఎం.మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా కె.రమేష్ చంద్ర, కోశాధికారిగా జి.నాగ కోటేశ్వరరావు, కార్యదర్శిగా ఎస్.స్వరూప రాణిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎం.జగదీష్, టీటీడీ డైరెక్టర్ ఏ.కోటేశ్వరరావు, కమ్మవారి సేవా సమితి విజయవాడ గ్రేటర్ అధ్యక్షులు నన్నపనేని నాగేశ్వరరావు, జి.రామకృష్ణ, జి.శ్రీనివాస్, ఏ.హనుమంతరావు, ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం ప్రధాన కార్యదర్శి కె.రఘుపతిరావు పాల్గొన్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేయాలనే ఆలోచనలో ఉన్నట్లుగా సమావేశం తీర్మానించడం జరిగిందని వారు తెలిపారు.

జూనియరు విభాగం ఎడ్ల పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు

విశాలాంధ్ర - దాచేపల్లి : శ్రీవీర్ల అంకమ్మతల్లి కొలుపుల తిరునాళ్ళలో భాగంగా రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్న ఎడ్ల పోటీల్లో బుధవారం రాత్రి ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు చేతుల మీదుగా జూనియరు విభాగం ఎడ్ల పోటీలను ప్రారంభించారు. వివిధ జిల్లాల నుంచి ఏడు జతల ఎడ్లు వచ్చాయి. ఇందులో గెలిచే ఆరు జతల ఎడ్లకు రూ 2.10 లక్షల నగదు బహుమతులను ఎమ్మెల్యే యరపతినేని ఇచ్చారు. పోటీలు ముగిసిన తర్వాత విజేతలకు ఈ నగదు బహుమతులు ఇవ్వనున్నారు. తొలుత అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో కూటమి నేతలు, ఆలయ అభివృద్ధి కమిటీ, ఎడ్ల పోటీల నిర్వహణ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

క్రైస్తవుల డిమాండ్లపై ముఖ్యమంత్రి వెంటనే స్పందించాలి

విశాలాంధ్ర - గుంటూరు సిటీ: క్రైస్తవుల డిమాండ్లపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంటనే స్పందించాలని పలువురు పాస్టర్లు విజ్ఞప్తి చేశారు. పాస్టర్ ప్రవీణ్ మృతి విషయంలో హైకోర్టు జడ్జి పర్యవేక్షణలో సీబీఐ దర్యాప్తు జరపాలని, పాస్టర్లు క్రైస్తవులు చర్చిల రక్షణ కోసం ప్రత్యేక చట్టాన్ని రూపొందించాలని, గుంటూరు నగరంలో క్రైస్తవ సమాధుల తోటలకు స్థలాల మంజూరు చేయాలని కోరుతూ క్రైస్తవ ఐక్యకార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టర్ కార్యాలయం ఎదుట చేస్తున్న రిలే నిరాహార ప్రార్థన దీక్షలు బుధవారం వారం 8వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో పాల్గొన్న పల్నాడు జిల్లా అమరావతి మండలం ఇమ్మానియేల్ మినిస్ట్రీస్ అధ్యక్షులు ఎన్.ఇమ్మానుయేల్, పెదకాకాని ఆంధ్ర ఇవాంజెలికల్ లూథరన్ చర్చి గురు మండల పాస్టర్ రెవరెండ్ జీవ రత్నములు మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ కుమార్ పగడాల మరణములో కోట్లాది మంది క్రైస్తవులకు పలు అనుమానాలు ఉన్నాయని, క్రింది స్థాయి విచారణలో నిజాలు వెల్లడి కాలేదని క్రైస్తవులు భావిస్తూ కలెక్టరేట్ ఎదుట హైకోర్టు జడ్జి పర్యవేక్షణలో సీబీఐ దర్యాప్తును కోరుతూ చేపట్టిన దీక్షలు దీర్ఘకాలిక ఉద్యమంగా మారకుండా తక్షణమే ముఖ్యమంత్రి స్పందించాలని, రాష్ట్రంలోని పలు ముఖ్యమైన చర్చిల పాస్టర్లతో సమావేశం జరిపి తన నిర్ణయాలను ముఖ్యమంత్రి వెల్లడించాలని విజ్ఞప్తి చేశారు.

పాస్టర్ డాక్టర్ రెవరెండ్ దివాకర్ బాబు పల్నాడు జిల్లా, ప్రవక్త డానియల్ అమరావతి మండలంలు దీక్షలో ప్రార్థనలు జరిపి ప్రసంగించారు. దీక్షా శిబిరంలో ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ గోళ్ళమూడి రాజసుందర్ బాబు దీక్షలోనూ పాల్గొన్న పాస్టర్లతోనూ క్రైస్తవ యువతతో సమావేశం నిర్వహించి క్రైస్తవుల డిమాండ్ల సాధనకు ఏ విధమైన కృషి జరపాలో వారికి ఉద్బోధించారు. కలెక్టర్ గాని ఆర్డీవో గాని, కనీసం తాసిల్దార్ కానీ తమ దీక్షా శిబిరాన్ని సందర్శించకపోవడం తమ బాధలు తెలుసుకోకపోవడం పట్ల నిరసన వ్యక్తం చేశారు. ప్రముఖ క్రైస్తవ గాయకులు మేతుషాలే పలు క్రైస్తవ గీతాలను ఆలపించారు. అమరావతి మండలం ఆల్ ఇండియా క్రిస్టియన్ యూత్ అసోసియేషన్ నాయకులు ఆమోసు, నాని, నిస్సిలు పలు డిమాండ్లను ఆమోదించాలంటూ నినాదాలు చేశారు. దీక్షా కార్యక్రమాన్ని మధు ప్రేమ జ్యోతి బాబు, గద్దె రతన శ్రీలు పర్యవేక్షించారు.

షర్మిలా రెడ్డి అక్రమ గృహ నిర్బంధం ప్రజాస్వామ్యాన్ని, మహిళా హక్కులను హరిండమే

విశాలాంధ్ర - చిలకలూరిపేట: రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి అక్రమ గృహ నిర్బంధాన్ని చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ ఖండించారు. రాష్ట్రంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ప్రజల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను, మహిళా హక్కులను కాలరాస్తుందనడానికి షర్మిలా రెడ్డి అక్రమ గృహ నిర్బంధం ప్రత్యక్ష నిదర్శనమని అన్నారు. అమరావతి రాజధాని నిర్మాణం ఐదు కోట్ల ఆంధ్ర ప్రజలకు సంబంధించిన అంశం కనుక ఆంధ్ర బిజెపికి ప్రతిపక్షంగా ఉన్న భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు గా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలను ప్రశ్నించే హక్కు షర్మిల రెడ్డికి ఉందన్నారు. ఈ పది సంవత్సరాల కాలంలో అమరావతి రాజధాని నిర్మాణం పూర్తి చేయడం కోసం కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏమాత్రం కూడా సహకరించకపోగా మొండి చేయి చూపిందన్నారు . అమరావతి రాజధాని శంకుస్థాపన కార్యక్రమం చెల్లి పెళ్లి ఘనంగా చేయాలి మళ్లీ మళ్లీ అన్న రీతిలో ఉంది తప్ప చిత్తశుద్ధితో రాజధాని నిర్మాణం పూర్తి చేయాలనే తలంపు లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. అక్రమ గృహ నిర్బంధాల ద్వారా కాంగ్రెస్ వాణిని అణచివేయాలనుకుంటే అందుకు పదింతలుగా ఉవ్వెత్తున ఎగసిపడే కెరటంలా ప్రజలలోకి ఎన్డీఏ కూటమి వైఫల్యాలను తీసుకువెళతామని మీకు తగిన గుణపాఠం చెబుతామని రాధాకృష్ణ హెచ్చరించారు.

అనుగురాజు విగ్రహం ఏర్పాటు సంతోషం : జంగా

విశాలాంధ్ర - పిడుగురాళ్ల : పల్నాటి చరిత్రలో 11వ శతాబ్దపు సుపరిపాలన అందించిన అనుగురాజు విగ్రహ ఏర్పాటుకు శ్రీకారం చుట్టడం సంతోషకరమని టిటిడి బోర్డు సభ్యులు జంగా కృష్ణమూర్తి తెలిపారు. పట్టణంలోని గంగమ్మ తల్లి దేవస్థానం ఎదురుగా అనుగురాజ్ విగ్రహం శంకుస్థాపన కార్యక్రమం బుధవారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జంగా తోపాటు తెదేపా యువనేత యరపతినేని నిఖిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ వెయ్యి ఏళ్ళ తర్వాత 11వ శతాబ్దంలో అఖండ పల్నాడుని స్థాపించి, పరిపాలించిన రాజు అనుగురాజు యాదవ్ విగ్రహ స్థాపనకు యాదవులంతా కలిసి సమాయత్తమవడం శుభపరిణామన్నారు. చరిత్ర వర్తమానంలో ఎన్నో విషయాలు తెలిపే సూచికన్నారు. నిఖిల్ మాట్లాడుతూ పల్నాటి చరిత్ర లోని ప్రతి ఘట్టాన్ని భావితరాలకు తెలిపేలా పుస్తక ప్రచురణకు సహకారం అందిస్తామన్నారు. భూమి పూజా కార్యక్రమంలో గంగమ్మ గుడి అధ్యక్షులు కొక్కెర కొండలు, ప్రముఖ కవి వై హెచ్ కె మోహన్ రావు, ఎ జనార్ధన్, మేకల ఆంజనేయులు, రాంబాబు, పల్నాడు పరిధిలోని యాదవ సామాజిక వర్గ ముఖ్య నాయకులు పార్టీలకతీతంగా పాల్గొన్నారు.

3వ రోజు 'వేసవి విజ్ఞాన తరగతులు'

విశాలాంధ్ర- ప్రత్తిపాడు : వేసవి శిక్షణ తరగతులు కార్యక్రమం స్థానిక గ్రంథాలయంలో మూడోవరోజు జరిగింది. ఈ సందర్భంగా ప్రత్తిపాడు శాఖ గ్రంథాల అధికారి బి.అరుణ పిల్లలకు అభినందనలు తెలిపారు. ప్రత్తిపాడు శాఖ గ్రంథాలయంలో బుధవారం ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు పుస్తక సమీక్ష, కథలు చదివించడం, జనరల్ నాలెడ్జి గురించి తెలియజేయడం జరిగింది.. సీనియర్ సిటిజన్ కాట్ర లింగారావుచే ధ్యానం క్లాస్ చెప్పించి, విద్యార్థులచే ధ్యానం చేపించారు. ఎవరి వయసు ఎంత ఉంటుందో కనీసం అన్ని నిమిషాలు రోజు రెండుసార్లుగా ధ్యానం చేయాలని లింగారావు సూచించారు. ఈ విధంగా ప్రతిరోజు నియమ బద్ధంగా ధ్యాన అభ్యాసాన్ని అలవాటు చేసుకోవాలని తెలియజేశారు. ధ్యానం వల్ల మనసు ప్రశాంతంగా, ఆనందంగా ఉంటుందని ప్రతిరోజు ధ్యానం అలవాటు చేసుకోవాలని విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. గ్రంథాలయ అధికారి బి.అరుణ మాట్లాడుతూ వేసవి విజ్ఞాన తరగతులను విద్యార్థినీ, విద్యార్థులు సద్వినియోగపరుచుకోవాలని కోరారు. అభివృద్ధిలోకి వెళ్లాలంటే ఇలాంటి శిక్షణ శిబిరంను వినియోగించుకోవాలని అన్నారు. ఇలాంటి శిబిరంలను ప్రభుత్వాలు నిర్వహించడం అమోఘమని కొనియాడారు. ఈ కార్యక్రమములో అధిక సంఖ్యలో విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

నిర్మల ఫార్మసిలో ప్రాంగణం ఎంపికలు

విశాలాంధ్ర-మంగళగిరి : నిర్మల ఫార్మసీ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు జరిగాయని కళా శాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాములరెడ్డి తెలిపారు. బుధవారం మంగళగిరి మండలం ఆత్మకూరు గ్రామ పరిధి లోని నిర్మల ఫార్మసీ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు జరిగినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాములరెడ్డి పేర్కొన్నారు. దేశీయ ఫార్మా సంస్థ అయినా హెట్రో కంపెనీ వారు తమ కళాశాలలో ప్రాంగణం ఎంపికలు జరిగాయని, ఎంపికలలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా వివిధ ఫార్మసీ కళాశాల నుండి మొత్తం 150 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ ప్రాంగణ ఎంపికలకు హాజరైన వారికి మొదటిగా రాత పరీక్ష నిర్వహించామని, వివిధ పరీక్షల అనంతరం ముఖాముఖి ఇంటర్వ్యూలకు 128 మంది విద్యార్థిని విద్యార్థులు ఎంపికయ్యారని, వీరిలో బి.ఫార్మసీ, ఎంఫార్మసీ, ఎమ్మెస్సీ, బీఎస్సీ, బీటెక్, పదవ తరగతి, ఇంటర్, ఐటిఐ, విద్యార్థులు ఉన్నారని ఆయన తెలిపారు. ఎంపికైన విద్యార్థిని విద్యార్థులకు వారం రోజులలో నియామకపత్రాలు అందుతాయని హెట్రో కంపెనీ ప్రతినిధి కే సమీర్ కుమార్ తెలిపారని ఆయన అన్నారు. ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులకు సెక్రటరీ సిస్టర్ జి. నిర్మల జ్యోతి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధి కల్పనాధికారి ఎం.ప్రశాంతి సమన్వయకర్తలు బి. జోజిబాబు, సీహెచ్ భార్గవ్ గోపి, సాంకేతిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.